జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

కృష్ణ | బుధవారం 18 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 55 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పనిచేసే సామర్థ్యం ఉన్నా దేశంలో 40% పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు

- దేశంలో నిరుద్యోగ సమస్యపై కీలక నివేదిక రిలీజ్
- పట్టభద్రులు చదువు పూర్తైన వెంటనే ఉద్యోగం పొందలేకపోతున్నారని వెల్లడి
- "గత కొన్ని దశాబ్దాలుగా దేశంలో యువ జనాభా సంఖ్య గణనీయంగా పెరిగింది.



## జగన్‌కు ధైర్యం ఉంటే సీఈసీపై పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలి



- విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- అభిశంసనకు మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్సీపీ ఎంపీలు సంతకాలు పెట్టాలని డిమాండ్
- రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ బీద ఏడుపులు ఏడ్చారు

**అమరావతి**

జగన్‌కు ధైర్యం ఉంటే కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారిపై పార్లమెంటులో పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలానే మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్సీపీ ఎంపీలు సంతకాలు పెట్టాలని అన్నారు. విజయనగరం జిల్లా పర్యటించిన షర్మిల జామి గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు, నా అక్కచెల్లెమ్మల ఓట్లు ఎక్కడ పోయాయో అని బీద ఏడుపులు ఏడ్చారు కదా అని అన్నారు. అవసరమైనచోట దొంగ ఓట్లు, అవసరం లేనిచోట ఓట్లు తొలగిస్తున్నారని మండిపడ్డారు. - మిగతా3లో



## ఇంధన కొరతపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

- పశ్చిమాసియా సంక్షోభం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గం: భారత్
- ఈయూ మంత్రుల సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రస్తావించారని చెప్పిన అధికార ప్రతినిధి
- దేశంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయి
- ఎక్కడా కొరత లేదని కేంద్ర స్పష్టం

# పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణే లక్ష్యం

- 'ఏపీ వన్' యాప్‌తో సత్వర సేవలు
- అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ వచ్చింది
- ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజల ఇళ్లకు చేర్చడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి
- కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్ జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్ జీ) వినియోగాన్ని గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలి
- ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు అవగాహన కల్పించాలి
- వారికి సంక్షిప్త సందేశాలు పంపాలి
- విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం రూపొందిస్తున్న 'ఏపీ వన్ యాప్'ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఊరటనిచ్చే వార్త చెప్పారు. రాష్ట్రానికి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ అందుబాటులోకి వచ్చిందని, గ్యాస్ నిల్వలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ వంటి కీలక అంశాలపై ఆయన ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ నిల్వలు ఉండగా, - మిగతా3లో

## రైల్వే శాఖపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్

- పరీక్షను కన్నడలో నిర్వహించాలని వేలాది మంది ఉద్యోగులు, పలు సంస్థలు శాంతియుతంగా విజ్ఞప్తి చేసినప్పటికీ రైల్వే శాఖ పట్టించుకోలేదు
- ఈ ఆకస్మిక నిర్ణయంతో కన్నడ ఉద్యోగులు తీవ్ర గందరగోళానికి, అనిశ్చితికి గురయ్యారు





## పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి

- కాబుల్ దాడిని ఖండించిన భారత్
- మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చెప్పుకునేందుకు పాకిస్థాన్ యత్నిస్తోందని భారత విదేశాంగ శాఖ విమర్శ
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని డిమాండ్

## 'ఆ నిబంధన సరికాదు'

- ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే ఎక్కువగా ఉంటే ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని సుప్రీం వ్యాఖ్య
- పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సుప్రీం కోర్టు సూచన

2



## వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్



- జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ జరుగుతోంది: జగన్
- విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులు
- అమరావతి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది
- రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు

**అమరావతి**

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు ఒంగోలు నియోజకవర్గ కేడర్‌తో భేటీ అయిన వైసీపీ అధినేత జగన్... కూటమి ప్రభుత్వంపై తన విమర్శనాస్త్రాలకు మరింత పదును పెట్టారు. వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్ అని... విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులని ఆయన అన్నారు. తమ ఐదేళ్ల పాలనకు, ప్రస్తుత చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఇప్పటికే గమనిస్తున్నారని జగన్ పేర్కొన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వంటి కష్టాలు ఎదురైనా, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం అమలు చేశామని గుర్తు చేశారు. సుమారు రూ. 2.7 లక్షల కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి - మిగతా3లో



## 291 మంది అభ్యర్థులతో టీఎంసీ జాబితా

- భవానీపూర్ బరిలో మమత-సువేందుతో మళ్లీ ఢీ
- ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటే, వంటగ్యాస్ సంక్షోభాన్ని సృష్టించొద్దు
- జనంలోకి వెళ్లేందుకు బీజేపీ భయపడుతోంది
- అభ్యర్థుల జాబితా విడుదల వేళ సీఎం మమత వ్యాఖ్యలు

# 20 లక్షల ఉద్యోగాల కల్పనే సింగిల్ అజెండా

- పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి
- మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ భవనంలో ఏపీఈడీబీ నూతన కార్యాలయం ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- దేశానికి వచ్చిన వంద రూపాయల పెట్టుబడుల్లో 25 రూపాయలు ఏపీకి వచ్చాయని వెల్లడి
- గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసింది
- దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి




**అమరావతి**

దేశానికి వచ్చిన వంద రూపాయల పెట్టుబడుల్లో 25 రూపాయలు ఏపీకే వచ్చాయని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఒప్పందాలతో పాటు పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ నెల 23వ తేదీన రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఇంతటితో తృప్తి పడకుండా ఎందుకు 5 స్టీల్ సిటీలు నిర్మించకూడదనే లక్ష్యంతో పని చేయాలని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే సింగిల్ అజెండాగా - మిగతా3లో

# పెట్రోల్, డీజిల్, ఎరువులపై యుద్ధ ప్రభావం

యుద్ధాల్లో స్పష్టమైన విజేతలు ఉండటం చాలా అరుదు. సామాన్య ప్రజలే తరచూ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది.ప్రపంచ ఇంధన మార్కెట్లు, సరఫరా గొలుసులు అస్తవ్యస్థంగా మారడంతో, కొన్ని దేశాలు తీవ్ర ఆర్థిక పర్యవసనాలను ఎదుర్కోవాల్సి వస్తోంది.అయితే ఇంతటి అనిశ్చితిలోనూ కొన్ని దేశాలు సరికొత్త వ్యూహాత్మక అవకాశాల కోసం చూస్తున్నాయి.ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆ ప్రాంతంలో ప్రతికూల పరిణామాలను కలిగిస్తోంది.గల్ఫ్ దేశాలను అస్థిరపరిచింది. మధ్య ప్రాచ్యంలోని వేలాది మంది ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో తమ ఇళ్లను విడిచి బయటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.చమురు ధరల పెరుగుదల, గల్ఫ్‌లో హార్ముజ్ జలసంధి వద్ద సముద్ర రవాణాకు కలుగుతున్న అంతరాయం వ్యాపారులకు, వినియోగదారులకు మరింత ఖర్చును పెంచుతోంది.ఇరాన్ రష్యాకు కీలకమైన మిత్రదేశం. అత్యంత ముఖ్యమైన సైనిక భాగస్వామి. సిరియాలో బషర్ అల్-అసద్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడం, వెనెజ్వెలాలో నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత.. మాస్కోకు దౌత్యపరంగా ఎదురైన మరో ఎదురుదెబ్బ ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించడం.అయితే, మధ్య ప్రాచ్యంలో నెలకొన్న సంక్షోభం యుక్రెయిన్‌తో రష్యా తలపడుతోన్న యుద్ధానికి ప్రయోజనకరంగా మారవచ్చు. ఎందుకంటే, అమెరికా తన సైనిక బలగాలను మధ్య ప్రాచ్య సంక్షోభం వైపు మళ్లించవచ్చు." పేట్రియాట్ క్షిపణులు, ఇంటర్‌సెప్టార్లు తగ్గిపోవడం రష్యాకు ప్రయోజనకరంగా మారుతుంది. దీనివల్ల యుక్రెయిన్‌కు అందే ఆయుధాల సంఖ్య తగ్గిపోతుంది" అని సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన పారిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ స్టడీస్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ నికోల్ గ్రాజేవ్‌స్కీ పర్షియన్‌కు చెప్పారు.తెహ్రాన్‌కు షాహెద్ డ్రోన్ల అవసరం పెరిగినందువల్ల యుక్రెయిన్‌లో మాస్కో సామర్థ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపకపోవచ్చని నిపుణులు అంటున్నారు."యుక్రెయిన్‌తో యుద్ధం మొదలైనప్పుడు ఒక నిర్దిష్ట కాలం పాటు రక్షణ సహకారాల్లో భాగంగా రష్యా ఇరాన్‌పై ఆధారపడింది. అప్పుడు ఇరాన్ షాహెద్ డ్రోన్లను అందించింది. ముఖ్యంగా 2022-23ల్లో వీటి ప్రొడక్షన్ టెక్నాలజీని, ఈ డ్రోన్ల లైసెన్స్‌లను రష్యాకు అందించింది" అని అమెరికాలోని సెంటర్ ఫర్ నాన్-ప్రొలిఫరేషన్ స్టడీస్‌కు చెందిన యురేసియా డైరెక్టర్ హన్నా నోట్ తెలిపారు.'ఇప్పుడు యుక్రెయిన్‌లో యుద్ధం కొనసాగించడానికి రష్యాకు ఇరాన్ మద్దతు అవసరం లేని దశలో ఉంది. రష్యా సొంతంగా షాహెద్ డ్రోన్లను ఉత్పత్తి చేసుకోగలదు" అని తెలిపారు.ఇదే సమయంలో చమురు, గ్యాస్ సరఫరాలకు అత్యంత కీలక మార్గమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో చమురు ధరలు పెరిగాయి. ఇది యుక్రెయిన్ యుద్ధంతో తీవ్ర ఒత్తిడికి గురైన రష్యాకు కొంత ఆర్థిక ఉపశమనం కలిగిస్తుంది.రష్యా బడ్జెట్ ఎక్కువగా ఆ దేశ చమురు ఎగుమతులపైనే ఆధారపడింది. అప్పట్లో బ్యారల్ చమురు ధర 59 డాలర్లు ఉండేది. ప్రస్తుతం ముడి చమురు ధర గణనీయంగా పెరిగింది. ఒకానొక సమయంలో బ్యారల్ సుమారు 120 డాలర్లకు ఎగిసింది.గల్ఫ్‌లోని ప్రముఖ చమురు ఉత్పత్తిదారులు ఉత్పత్తిని తగ్గించడంతో.. ప్రస్తుతం చైనా, భారత్ వంటి ముఖ్యమైన మార్కెట్లకు రష్యా మరింత ఎక్కువగా ఎగుమతి చేసే అవకాశం ఉంది."గతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా అమెరికా భారత్‌ను అడ్డుకుంది. కానీ, ప్రస్తుతం సంక్షోభంతో భారత్‌కు కాస్త ఉపశమనాన్ని కల్పిస్తూ.. మళ్లీ రష్యా చమురు కొనుగోలుకు అనుమతిచ్చింది. కనీసం వచ్చే నెల వరకు ఈ కొనుగోళ్లు కొనసాగవచ్చు ' అని గ్లోబల్ ఎనర్జీ, కమొడిటీ మార్కెట్ ఇంటెలిజెన్స్ కంపెనీ ఆర్గస్ చీఫ్ ఎకనామిస్ట్ డేవిడ్ ఫైఫె చెప్పారు.ఈ సమస్యల నుంచి కొంత బయటపడేందుకు రష్యా చమురుపై ఆంక్షలను సడలించాలని ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి.ఇరాన్ యుద్ధం వల్ల చైనాపై పడే ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా చూడాల్సి ఉంది.చైనా ముడిచమురు దిగుమతుల్లో కేవలం 12 శాతం మాత్రమే ఇరాన్ నుంచి వస్తుందని సెంటర్ ఆన్ గ్లోబల్ ఎనర్జీ పాలసీ తెలిపింది.పైగా, చైనాలో కొన్ని నెలలకు సరిపడా చమురు సరఫరాలున్నాయి. ఆ తర్వాత తేలికగా రష్యా సాయాన్ని కూడా చైనా కోరుతుండొచ్చు.అయితే యుద్ధం వల్ల, చైనా "ఎగుమతుల ఆధారిత పరిశ్రమల రంగం" ప్రభావితం చెందవచ్చని ఫైఫె తెలిపారు.ప్రాపర్టీ ధరలు పడిపోవడం, దేశీయ వ్యయం తగ్గిపోవడంతో సతమతమవుతున్న చైనా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా పనిచేసేది, ఆ దేశ జీడీపీలో 20శాతం వాటా ఉన్న ఎగుమతులే.హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణాకు నెలకొన్న అంతరాయం చైనాకు అంత పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ, చైనా ఉత్పత్తులు పశ్చిమానికి వెళ్లేందుకు అట్లాంటిక్ చేరుకోవడం క్లిష్టంగా మారవచ్చు.మరోవైపు, ఆసియా, యూరప్, ఆఫ్రికాలను కలిపే అరేబియన్ ద్వీపకల్పంలోని బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిలో కూడా ఇరాన్ అండదండలున్న హౌతీలు దాడులు చేస్తున్నారు." ఇరాన్‌పై యుద్ధంలో చైనాకు దౌత్య అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అమెరికాకు సమతూకంగా తనను తాను నిలబెట్టుకునేందుకు ఇది ప్రయత్నిస్తుంది" అని యూకే రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఫిలిప్ షెట్లర్ జోన్స్ చెప్పారు.మధ్య ప్రాచ్యంలోని చమురు, గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడ్డ ఆగ్నేయాసియా దేశాలు ఈ యుద్ధంతో ఎక్కువగా ప్రభావితమవుతాయి.కొన్ని ఇప్పటికే కఠినమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి. వీలైనంత త్వరగా ఆర్థిక ప్రభావాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి. వియత్నాంలో ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి డీజిల్ ధర 60 శాతం పెరిగింది. వీలైతే ప్రతి ఒక్కరూ ఇళ్ల నుంచే పనిచేయాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది.మధ్య ప్రాచ్యం నుంచి ముడిచమురు దిగుమతులపైనే 95 శాతం ఆధారపడ్డ ఫిలిప్పీన్స్‌లో ఎమర్జెన్సీ సేవల్లో పనిచేసే వారు మినహాయించి ప్రభుత్వ రంగ ఉద్యోగులు ప్రస్తుతం వారానికి నాలుగు రోజులే పనిచేస్తున్నారు.పాకిస్తాన్‌లో కూడా ఇదే రకమైన ఆంక్షలను ప్రవేశపెట్టారు. వీలైనప్పుడల్లా వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలను జారీ చేస్తున్నారు. యూనివర్సిటీ తరగతులన్నీ ఆన్‌లైన్‌లోకి మారాయి.యుద్ధభయంతో భారీ కొనుగోళ్ల కారణంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇబ్బంది పడుతోంది. పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో, కార్లకు రోజుకు 10 లీటర్లు, మోటార్‌సైకిళ్లకు కేవలం రెండు లీటర్లు మాత్రమే ఇచ్చేలా పలు నిర్ణయాలను ప్రకటించింది.కానీ, యుద్ధం పర్యవసనాలు ఇంధన కొరతలకు మించి ఉండనున్నాయి.ప్రపంచవ్యాప్తంగా రైతులు తమ పంటల కోసం ఎరువులపై ఆధారపడ్డారు. ఈ ఎరువుల రవాణాలో అంతరాయాలు ఏర్పడితే, ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతకు ప్రమాదం వాటిల్లనుంది." ప్రపంచ యూరియాలో 30 శాతం హార్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంది. పెట్రో కెమికల్స్ నుంచి యూరియా వస్తుంది. ముడి చమురును శుద్ధి చేయడం ద్వారా పెట్రోకెమికల్స్ తయారవుతుంది. ప్రపంచ మార్కెట్ల నుంచి 30 శాతం యూరియాను తీసివేస్తే, ప్రపంచ ఆహార భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపనుంది" థింక్ ట్యాంక్ చాథమ్ హౌస్ మిడిల్ ఈస్ట్ నిపుణులు నీల్ క్విలియం తెలిపారు.ప్రపంచంలో అతిపెద్ద గ్యాస్ ఎగుమతిదారుల్లో ఒకటైన, ఎరువుల కోసం యూరియాను ఉత్పత్తి చేసే ప్రధాన సంస్థల్లో ఒకటి ఖతార్ ఇంధన స్థావరాలపై దాడులు జరిగాయి. ఈ దాడులతో కంపెనీలు తమ ఉత్పత్తి, డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేసేలా అత్యవసర చర్యలను ప్రకటించాల్సి వచ్చింది."ఆహార భద్రత , ద్రవ్యోల్బణంపై ప్రభావాన్ని మీరు చూడొచ్చు" అని క్విలియం తెలిపారు."ఈ ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా లెక్కించలేదు. కానీ, పంటలకు ఇబ్బందులు ఎదురైతే, ఎరువుల కోసం రైతులు ఇబ్బంది పడితే మనం దీర్ఘకాలిక ప్రభావాన్ని చూడాల్సి రావచ్చు" అన్నారు.

# ఏపీలో ఇక ఆఫీసర్ల హవా

**విజయవాడ :** ఏపీలో ఇక ఆఫీసర్ల హవా.. లీడర్ల దారెటు? నగరాలు, పట్టణాల్లో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటుందా? రాష్ట్రంలో అధికారం మారిన పరిస్థితుల్లో లీడర్లు జంపింగ్‌లకు రెడీ అవుతున్న పరిస్థితి ఉంది. క్యాస్ట్ ఈక్వేషన్, ఆర్థిక, అంగ బలాన్ని లెక్కలేసుకుని పార్టీలు మారితే మళ్లీ పదవులు చేపట్టొచ్చని వలస పక్షుల ఆలోచనగా చెబుతున్నారు. పాలక వర్గాల గడువు ముగుస్తుంది. అధికారుల పాలన రానుంది. ఏపీలోని 86 నగర పంచాయతీలు, 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించింది ప్రభుత్వం. కొత్తగా కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎన్నికై..పాలకవర్గాలు కొలువుదీరే వరకు మున్సిపాలిటీల్లో స్పెషల్ ఆఫీసర్లు పాలనలో కొనసాగనుంది. దాదాపు 90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ప్రత్యేకాధికారుల పాలన కిందకు వెళ్లిపోనున్నాయి. కార్పొరేషన్లకు ఐఏఎస్ స్థాయి ఆఫీసర్లను, మున్సిపాలిటీలకు ఆర్డీవో క్యాడర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించింది సర్కార్. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం కార్పొరేషన్లకు ఐఏఎస్ అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా వ్యవహంచనున్నారు. మళ్లీ ఎన్నికలు జరిగి మేయర్లు బాధ్యతలు స్వీకరించే వరకు వీరి ఆధ్వర్యంలో ఆయా నగరాల్లో పాలన వ్యవహారాలు కొనసాగనున్నాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో లీడర్లు కుర్చీలను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోతున్నా ఇప్పటివరకు 90 శాతం మున్సిపాలిటీలు వైసీపీ నేతల చేతుల్లోనే ఉన్నాయి. ఆ పార్టీకి




చెందిన నేతలే మున్సిపల్ ఛైర్మన్లుగా, మేయర్లుగా కొనసాగుతున్నారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క తాడిపత్రి మినహా రాష్ట్రంలో మిగిలిన అన్నిచోట్ల వైసీపీనే పాగా వేసింది.అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొన్ని చోట్ల రాజకీయ పరిస్థితులు మారడం, కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించడంతో..పది పదిహేను మున్సిపాలిటీలను టీడీపీ కైవసం చేసుకుంది. అయినప్పటికీ ఇప్పటికీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వైసీపీ నేతలే ఛైర్మన్లు, మేయర్లుగా ఉన్నారు. పదవీ కాలం పూర్తి కావడంతో వాళ్లంతా మాజీలు అవుతున్నారు. దీంతో నగరాలు, పట్టణాల్లో పొలిటికల్ ఈక్వేషన్స్ మారుతున్నట్లు కనిపిస్తోంది.జూన్‌లోపు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే యోచనలో కూటమి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అప్పుడే పట్టణాల్లో రాజకీయ వేడి వేడెక్కుతోంది. ఇప్పటికే కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా పని చేస్తున్న వాళ్లు బరిలోకి దిగేందుకు సిద్ధపడుతుండగా..కొత్తగా మరికొందరు లీడర్లు ఎన్నికల రంగంలోకి దిగేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో అధికారం మారిన పరిస్థితుల్లో లీడర్లు జంపింగ్‌లకు రెడీ అవుతున్న పరిస్థితి ఉంది. క్యాస్ట్ ఈక్వేషన్, ఆర్థిక, అంగ బలాన్ని లెక్కలేసుకుని పార్టీలు మారితే మళ్లీ పదవులు చేపట్టొచ్చని వలస పక్షుల ఆలోచనగా చెబుతున్నారు.కార్పొరేషన్లలో అయితే పొలిటికల్ హీట్ నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంటుంది. పలు చోట్ల ఇప్పటికే మేయర్ కుర్చీలు టీడీపీ ఖాతాలో ఉండగా..కడప లాంటి చోట వైసీపీ పట్టు కొనసాగిస్తోంది. దీంతో గతంలో వైసీపీ గెలిచినట్లు వార్ వన్ సైడే అన్నట్లుగా మున్సిపల్ ఎన్నికల్లో పాగా వేయాలని ప్లాన్ చేస్తోందట కూటమి. ఇదే అదునుగా పార్టీ మారాలనుకుంటున్న పలువురు లీడర్లు కూడా పావులు కదుపుతున్నట్లు ఇన్ సైడ్ టాక్. పురపోరు నాటికి లీడర్ల జంపింగ్‌లు, పొలిటికల్ ఈక్వేషన్లు ఎలా మారుతాయో? తాజా మాజీలు మళ్లీ ఎన్నికల బరిలో నిలుస్తారో లేదో? ఒకవేళ పోటీ చేసినా ఏ పార్టీ నుంచి ఎవరు బరిలోకి దిగుతారోనని లోకల్ పాలిటిక్స్ అప్పుడే వేడెక్కుతున్నాయి

# హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుంది. అమరావతి నిర్మాణంలో భాగంగా జీఏడీ, హెచ్‌ఓడీ టవర్లు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. జీఏడీ టవర్ 47 అంతస్థులతో, మిగతా నాలుగు హెచ్‌ఓడీ టవర్లను 40 అంతస్తులతో నిర్మిస్తున్నారు. డయాగ్రిడ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే టవర్ -1కు సంబంధించి మొదటి స్టీల్ డయాగ్రిడ్ అమర్చే పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. మంత్రి నారాయణ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. 2028 అక్టోబర్ నాటికల్లో టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులలో వేగం పెరిగింది. సోమవారం రోజున అమరావతిలోని హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో భాగంగా టవర్ -1కు మొదటి స్టీల్ డయాగ్రిడ్ అమర్చే పనులు ప్రారంభమయ్యాయి. ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభమయ్యాయి. అనంతరం విలేకర్లతో మాట్లాడిన మంత్రి నారాయణ .. అమరావతి రైతులకు చెప్పిన మాట



ప్రకారమే రాజధాని నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమరావతి జీఏడీ, హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో భాగంగా డయాగ్రిడ్ టెక్నాలజీతో మొత్తం ఐదు టవర్లు నిర్మిస్తున్నట్లు నారాయణ వెల్లడించారు.47 అంతస్తులలో జీఏడీ టవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. మిగతా టవర్లను 40 అంతస్తులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. 53 లక్షల చదరపు అడుగుల బిల్ట్ ఏరియాతో టవర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. అన్ని కార్యాలయాలు, అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా ఈ టవర్లను డిజైన్ చేసినట్లు తెలిపారు. 2028 అక్టోబర్ నాటికి జీఏడీ, హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.మరోవైపు మూడు ప్యాకేజీల కింద అమరావతిలో టవర్ల నిర్మాణం చేపడుతున్నారు. రూ.4,688.82 కోట్ల అంచనా వ్యయంతో వీటి నిర్మాణం చేపట్టారు. మొదటి ప్యాకేజీ కింద రూ.1,126.51 కోట్లతో జీఏడీ టవర్ నిర్మిస్తున్నారు. రెండో ప్యాకేజీ పనుల కింద 1,897.86 కోట్ల రూపాయలతో 1, 2 టవర్లు నిర్మించనున్నారు. మూడో ప్యాకేజీ పనుల కింద రూ.1,664.45 కోట్లతో మూడు, నాలుగో టవర్లు నిర్మించనున్నారు. ఈ ఐకానిక్ టవర్ల నిర్మాణం డయాగ్రిడ్ విధానంలో చేపట్టనున్నారు.టవర్లలో జీఏడీ టవర్ అన్నింటికంటే ఎత్తు ఉండనుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా జీఏడీ టవర్‌ను 47 అంతస్తులుగా నిర్మించనున్నారు. ఇందులోనే సీఎం ఆఫీస్ ఉంటుంది. జీఏడీ టవర్ టెర్రస్‌పై హెలిప్యాడ్ నిర్మించనున్నారు. మిగతా నాలుగు హెచ్‌ఓడీ టవర్లను 40 అంతస్తుల చొప్పున నిర్మించనున్నారు. ఇక ఈ డిజైన్ 60 వేల టన్నుల స్టీల్ అవసరమవుతుందని అంచనా.

## పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

తాజాగా విశాఖలో అదనపు స్టాక్ చేరడంతో సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం భరోసా ఇచ్చారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయాన్ని ప్రస్తుతం ఉన్న దానికంటే తగ్గించి, కేవలం 1.5 రోజుల్లో వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు గ్యాస్ కొరత రాకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌ల లభ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.

**పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణే లక్ష్యం**

ఎల్పీజీ సరఫరాను పర్యవేక్షిస్తూనే, దీనికి శాశ్వత ప్రత్యామ్నాయంపై ముఖ్యమంత్రి దృష్టి సారించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్వర్క్‌ను మరింతగా విస్తరించడం ద్వారా ప్రజలపై భారం తగ్గించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజల ఇళ్లకు చేర్చడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్ జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్ జీ) వినియోగాన్ని గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. గతంలో ఎల్ఎన్జీని ఏపీకి కేటాయించుకుని, రెండు సీజన్లలో పైప్ లైన్ ద్వారా కొండపల్లి వరకు తీసుకురాగలిగామని సీఎం గుర్తు చేశారు. తక్కువ వ్యయంతో కూడిన ఇంధనాన్ని వినియోగదారులకు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మెఘా గ్యాస్ వంటి సంస్థలు 198 సీఎన్జీ స్టేషన్ల ద్వారా గ్యాస్ సరఫరా చేస్తున్నాయని, 1.68 లక్షల గృహాలకు కనెక్షన్లు ఇచ్చే మౌలిక సదుపాయాలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, అమరావతితో పాటు ఇతర పట్టణ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను భారీగా విస్తరించేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సహకరించేలా పెట్రోలియం కంపెనీలతో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

**'ఏపీ వన్' యాప్‌తో సత్వర సేవలు**

ఈ సమీక్షలో కేవలం ఇంధన అంశాలకే పరిమితం కాకుండా, పలు పాలనాపరమైన అంశాలపైనా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని, వారికి సంక్షిప్త సందేశాలు పంపాలని సూచించారు. విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం రూపొందిస్తున్న 'ఏపీ వన్ యాప్'ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ శాఖలు 'డేటా లేక్', 'అవేర్' వేదికలను ఏ మేరకు వినియోగించుకుంటున్నాయో గుర్తించి, వేసవిలో తాగునీరు, వడగాల్పులు, పశుగ్రాసం వంటి అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని, స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులు, గెయిల్, ఓఎన్జీసీ, వివిధ పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్

-మొదటిపేజీ తరువాయి

చేరవేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే అప్పులు రూ. 3.30 లక్షల కోట్లు దాటాయని విమర్శించారు. జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడు? అనే చర్చ ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానం సాగుతోందని, అమరావతి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అవినీతి కోసమే వారు అధికారంలో ఉన్నారని, ఎన్నికల హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. ఈ భేటీలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## జగన్‌కు ధైర్యం ఉంటే సీఈసీపై పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పనిచేస్తోందని షర్మిల అన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానికి మద్దతు ప్రకటించాలని షర్మిల అన్నారు. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోదీ తన చేతుల్లో పెట్టుకున్నారని ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తోందని షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ బీద ఏడుపులు ఏడ్చారు. జగన్ కు ధైర్యం ఉంటే కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారిపై పార్లమెంటులో పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలి. అలానే మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్సీపీ ఎంపీలు సంతకాలు పెట్టాలి. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి. ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోదీ తన చేతుల్లో పెట్టుకున్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తోంది.- వైఎస్ షర్మిల, ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీకాకుళం జిల్లాలో షర్మిల పర్యటన: అదే విధంగా నిన్న శ్రీకాకుళం జిల్లాలో షర్మిల పర్యటించారు. ఆముదాలవలస నియోజకవర్గంలోని కొర్లకోట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ బానిసగా మారారని అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడీ శీలం, కిల్లి కృపారాణి, శ్రీకాకుళం జిల్లా సీపీసీ అధ్యక్షులు సనపల అన్నాజీరావుతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే సింగిల్ అజెండా

-మొదటిపేజీ తరువాయి




ప్రభుత్వ ఏకైక లక్ష్యం కావాలని అన్నారు. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటు చేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్న మంత్రి ఇప్పుడు మరింత స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. రిలయన్స్ సీబీజీ ప్రాజెక్ట్ వల్ల పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే సుమారు 22 క్లస్టర్లను గుర్తించామని వర్టికల్ ఇంటిగ్రేషన్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్?పై దృషి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసింది. దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. ఒప్పందాలతో పాటు పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి. ఇప్పుడు మరింత స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉంది. రిలయన్స్ సీబీజీ ప్రాజెక్ట్ వల్ల పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయి. ఇప్పటికే సుమారు 22 క్లస్టర్లను గుర్తించాము. వర్టికల్ ఇంటిగ్రేషన్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పై దృషి సారించాలి. ఈ నెల 23న రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తాము.- నారా లోకేశ్, మంత్రి

# పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో ప్రారంభం అయిన 3 రోజుల అటల్ బూట్ క్యాంప్"









**తేది. 17/03/2026.ప్రజాజ్యోతి న్యూస్** పాతపట్నం స్థానిక పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల పాతపట్నం లో సోమవారం నుండి బుధవారం వరకు 3 రోజుల అటల్ బూట్ క్యాంప్ ను ప్రిన్సిపల్ రత్నకుమారి రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు.ఈ మూడు రోజుల కార్యశాల లో అటల్ ఇంచార్జ్ టీచర్ చిన్న బాబు, అటల్ ప్రత్యేక ట్రైనర్ శివ,సంతోష్ పాణిగ్రాహి ఆధ్వర్యంలో 6 వ తరగతి నుండి 9 వ తరగతి లో సృజనాత్మకత కలిగిన విద్యార్థులును ఎంపిక చేసి వారికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వంటి అత్యాధునిక ప్రయోగాలు పై మూడు రోజులు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, చివరి రోజు విద్యార్థులు కు ధృవీకరణ పత్రాలు ప్రధానం చేస్తారు. ప్రిన్సిపాల్ రత్నకుమారి ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని, ప్రయోగాత్మక అభ్యసనానికి ఎక్కువ సమయం వెచ్చించాలని ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వలన విద్యార్థులలో సృజనాత్మకత, శాస్త్రీయ జిజ్ఞాసంను వెలికి తీయవచ్చు అని తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ ప్రసాద రావు మాట్లాడుతూ అటల్ ప్రయోగశాల లు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఓ వరం అని వీటిని సరిఅయిన రీతిలో ఉపయోగించుకుంటే మీరు దేశం గర్వించే శాస్త్రజ్ఞులు అవ్వొచ్చు అని విద్యార్థుల కు తెలిపారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు అప్పలరాజు, సురేష్, దేవి, రాములు, ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఆధునిక మరుగుదొడ్లు... పనులు త్వరగా పూర్తి చేయాలని సూచన



**బాపట్ల మార్చి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిర్మిస్తున్న సామాజిక మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.జిల్లా నలుమూలల నుంచి అధికారిక పనుల కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక సదుపాయాలతో ఈ మరుగుదొడ్ల సముదాయాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ భారత్ పథకం కింద రూ.21 లక్షలు, డీఎంఎఫ్ నిధుల నుంచి రూ.9 లక్షలు మంజూరు చేయడంతో మొత్తం రూ.30 లక్షల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 20 మరుగుదొడ్లు, 20 యూరినల్స్‌తో పాటు సింకులు, నీటి సరఫరా వ్యవస్థ వంటి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా సదుపాయాలు కల్పించేలా పనులు జరగాలని సూచించారు. అలాగే ప్రహరీ గోడ నిర్మాణం, శుభ్రత, నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.ఇంకా భవన సముదాయంలో అవసరమైన ఫ్యాన్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రహరీ గోడ వెలుపల అవగాహన చిత్రాలు వేయాలని సూచించారు. వారంలోపే పనులను పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బందికి గడువు విధించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డీఈ, ఏఈలు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేసిన ఎస్పీ



**బాపట్ల మార్చి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక బృందం రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మంగళవారం బాధితులకు స్వయంగా అందజేశారు. జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పంపిణీ జరిగింది.ఫిబ్రవరి నెలలోనే సుమారు రూ.40 లక్షల 20 వేల విలువైన 201 మొబైల్ ఫోన్లను ఐటి కోర్ బృందం, స్థానిక పోలీసులతో కలిసి రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే గత మూడు నెలల్లో స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ.1 కోట్ల 61 లక్షల 20 వేల విలువైన 806 ఫోన్లు గుర్తించి బాధితులకు అప్పగించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు వంటి ముఖ్యమైన డేటా అందులోనే ఉండటంతో ఫోన్ పోయినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సీఈఐఆర్, పోర్టల్ సహాయంతో ఫోన్లను వేగంగా ట్రేస్ చేస్తున్నామని వివరించారు. ప్రతి నెల మొబైల్ రికవరీ మేళా నిర్వహించి బాధితులకు ఫోన్లు అందజేస్తున్నామని తెలిపారు.మొబైల్ పోయిన వెంటనే డబల్యూ డబల్యూ డబల్యూ . సి ఈ ఐ ఆర్ .గవర్నమెంట్ . ఐ ఎన్ వెబ్‌సైట్‌లో లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. అలాగే బిల్లులు లేని లేదా అనుమానాస్పదంగా తక్కువ ధరకు లభించే సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు పి.జగదీష్ నాయక్, ఎండి.మోయిన్, ఏ.శ్రీనివాసరావు, సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, ఎస్బీ ఇన్స్పెక్టర్ బి.నారాయణ, ఆర్ఐ షేక్ మౌలుద్దీన్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.రికవరీ చేసిన ఫోన్లు తిరిగి అందుకోవడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేసి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల వద్ద ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్ తొలగింపు

**విద్యార్థుల భద్రతకు విద్యుత్ శాఖ తక్షణ చర్య**

**ఏ.ఈ కృష్ణ, జూనియర్ లైన్ మ్యాన్ ఆనంద్ సేవలకు ప్రశంసలు**

**ప్రమాదం తొలగడంతో ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు**

**. ప్రజా సమస్యలపై స్పందనకు ఆదర్శంగా విద్యుత్ శాఖ**





**మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్ (మైలవరం) :** పాఠశాల భద్రతకు ప్రాధాన్యం – ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్ తొలగించిన విద్యుత్ శాఖమైలవరం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ విద్యార్థులకు పెద్ద ముప్పుగా మారింది. పాఠశాల వద్దనే ఉండటం వల్ల విద్యార్థులు ప్రతిరోజూ భయాందోళనలకు గురవుతూ పాఠశాలకు రాకపోకలు సాగించేవారు. ముఖ్యంగా చిన్నారులు తెలియక దగ్గరికి వెళ్లే ప్రమాదం ఉండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కలిసి విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా, వారు తక్షణమే స్పందించారు. పాఠశాల విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆ ట్రాన్స్ఫార్మర్ను అక్కడి నుండి తొలగించి, దూర ప్రాంతంలో సురక్షితంగా ఏర్పాటు చేశారు.ఈ చర్యతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాల పరిసరాల్లో ప్రమాదం తొలగడంతో ఇప్పుడు విద్యార్థులు నిర్భయంగా చదువుకు హాజరవుతున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరును ప్రశంసించారు. ముఖ్యంగా ఏ.ఈ కృష్ణ, జూనియర్ లైన్ మ్యాన్ ఆనంద్ వేగంగా స్పందించి సమస్యను పరిష్కరించడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ శాఖలు ఇలాగే ప్రజా సమస్యలపై స్పందిస్తే గ్రామీణ ప్రాంతాల్లో భద్రత మరింత మెరుగుపడుతుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం.... ఎమ్మెల్యే వసంత..!!



**జి.కొండూరు:( మార్చి 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):**మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఇబ్రహీంపట్నం రింగు సెంటరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పోరాడిన మననీయులు, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ అన్నారు.అమరజీవి త్యాగస్ఫూర్తిని భావితరాలకు చాటి చెప్పే విధంగా 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్' పేరుతో అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు గ58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా ఆయన పేరుతో నిర్మించిన స్మృతివనంలో 58 అడుగుల ఎత్తైన భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీ.శే. పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన కాంస్య విగ్రహాన్ని నేడు ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు.తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు గారు పోరాటం చేశారన్నారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారన్నారు. 1952లో మద్రాస్లోని బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారని, 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారన్నారు.దివంగత పొట్టి శ్రీరాములు గారు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో ఎంతోమంది విద్యార్థులు, అభ్యుదయ వాదులు, బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగువాళ్లకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ సాధన కోసమే కాకుండా సాంఘిక అసమానతలు, దురాచారాలపై కూడా పొట్టి శ్రీరాములు పోరాడారన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వృథా కానివ్వకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

# నిన్నటితో ముగిసిన కౌన్సిలర్ల పదవీకాలం

**వైకాపా కౌన్సిలర్లను సన్మానించిన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి**



**గుంతకల్లు మార్చి 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం మంగళవారం తో ఐదు సంవత్సరాలు పూర్తి అయి ముగిసిన సందర్భంగా కౌన్సిలర్లను గౌరవిస్తూ గుంతకల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే మరియు వై కా పా గుంతకల్లు సమన్వయకర్త వై వెంకటరామి రెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ వెనుక నడుస్తూ ఎన్నికల సమయంలో ఎన్ని ప్రలోభాల కు గురి చేసిన మీలో ఏ ఒక్క రు ప్రలోభాలకు లోను కాకుం డా అంకితభావంతో పార్టీ కోసం నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడినందుకు మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞత లు తెలియజేస్తున్నానని తెలిపారు. పదవి కాలం పూర్త యింది అన్న నిరుత్సాహంతో లేకుండా రేపటి నుంచి మరింత ఉత్సాహంతో ప్రజల్లో ఉండా లని రానున్న రోజులు మనవేన ని గుంతకల్లు మున్సిపాలిటీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేస్తామని, అదేవిధం గా నియోజకవర్గంలో కూడా మన జగన్మోహన్ రెడ్డి నాయ కత్వంలో జండా ఎగిరేస్తామని రానున్న రోజుల్లో మరిన్ని సమ స్యల పైన పోరాటం చేస్తూ ప్రజ ల పక్షాన నిలిస్తే మీ అందరికీ మంచి రోజులు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్. భవాని, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు నైరుతి రెడ్డి, మైమున్ బీ, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం కౌన్సిలర్లు అందరూ గౌరవ మాజీ శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి కి ప్రత్యేక మైన కృతజ్ఞతలు తెలియజే శారు.మా సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించినందుకు మేము ఎప్పటికీ మీకు రుణప డి ఉంటామని మీ అడుగులో నే అడుగు వేస్తూ ఏ కార్యక్రమా నికి పిలిపించిన మేమందరం మీ వెంటే నడుస్తామని తెలియ జేశారుఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రం నుంచి డ్రగ్స్, గంజాయి మాఫియాను తరిమికొడుదాం

**– డివైఎఫ్ఐ**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, గంజాయి మాఫియాను తరిమికొడుదాం అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కడప జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి వద్దు – ఆరోగ్యం, జీవితం ముద్దు అంటు జీపు జాతాను ఎక్సైజ్ సిఐ సీతారామరెడ్డి, అర్బన్ ఎస్సై కొండా రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణతో కలిసి ప్రారంభించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యం. చిన్ని అధ్యక్షత జరిగిన ప్రారంభ సభలో జి. రామన్న మాట్లాడుతూ ఎదుటి వారికి చెప్పేటందుకు నీతులు ఉన్నాయి అనే సామేత గుర్తు వస్తుందని ఎద్దేవా చేశారు. ఒక వైపు కూటమి ప్రభుత్వం డ్రగ్స్ ను వందరోజుల్లో తరిమికొడుదాం అని పిలుపునిస్తే ఇంకోవైపు రెండు రోజుల క్రితం ఏలూరుకు చెందిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డ్రగ్స్ పార్టీలో అడ్డంగా దొరికి ఒక రోజులోనే స్టేషన్ బెయిల్ తీసుకుని ఢిల్లీలో పార్లమెంటుకు పోతాడు అని, సామాన్యుడు చిన్న తప్పు చేసిన పెద్ద శిక్ష వేసే నీచమైన విధానం ఉండటం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సాగుతున్న అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణాలో రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్, గంజాయి పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనాడు చాక్లెట్, బిస్కెట్, డ్రింక్స్ రూపంలో విచ్చలవిడిగా డ్రగ్స్ గంజాయిని అలవాటు చేసి యువతను పడుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డీ–అడిక్షన్ సెంటర్ల పెంచాలని డిమాండ్ చేశారు. గంజాయి భారిన పడిన యువతకు ప్రత్యమ్నాయ ఉపాధి చూపాలని కోరారు. గంజాయి కేసులో అమాయకులను కాకుండా అసలు దొంగలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈగల్ సెల్ ఏర్పాటు చేస్తున్న ప్రయత్నం చాలడం లేదన్నారు. డ్రగ్స్, గంజాయి వ్యాపారులు ఒక మాఫియాగా మరి ప్రభుత్వం మరియు పోలీసుల అండతోనే రెచ్చిపోతున్నరని తెలిపారు. గంజాయి మాఫియా వల్ల సామాన్యులకే కాదు నిజాయితీగా ఉండే పోలీస్ అధికారులకు సైతం రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పెంచలయ్య, తెలంగాణకు చెందిన ఎక్సైజ్ పోలీస్ కానిస్టేబుల్ సౌమ్య హత్యలే దీనికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి పై చేస్తుంది తక్కువ ప్రచారం ఎక్కువ అని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ లుమాట్లాడుతూ.... కడప జిల్లాకు యువత ఉక్కు పరిశ్రమ అడిగితే కూటమి ప్రభుత్వం మాత్రం గంజాయి, డ్రగ్స్ ను ఇస్తున్నారని తెలిపారు. కడప జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బద్వేలు, పోరుమామిళ్ల, బి. మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మద్దునూరు, యఱ్ఱగుంట్ల, కమలాపురం, ఖాజీపేట మీదగా రేపు సాయంత్రానికి కడపకు చేరుతుందని తెలిపారు. ఈ జాతాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేంద్ర బాబు,ఖజుజుఖ విద్యుత్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య, ఆవాజ్ జిల్లా కార్యదర్శి చాంద్బాషా, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, మండల కార్యదర్శి దేవదత్తం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుకు వెంకటేష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు జి అనంతమ్మ ఈఖీ× జిల్లా ఉపాధ్యక్షులు సునీల్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ కుమార్,బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ డివైఎఫ్ఐ మహిళా కమిటీ నాయకురాలు ఫాతిమా , డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు పట్టణ ఉపాధ్యక్షులు యువరాజు, సుధాకర్, సురేష్, ప్రసాద్ రెడ్డి, రమేష్, రాజేష్, సిఐటియు పట్టణ కోకన్వీనర్ పీసీ కొండయ్య, కాలువ శివకుమార్ , వృత్తిదారుల సంఘం పట్టణ కార్యదర్శి గంగనపల్లి నాగార్జున, గంప సుబ్బరాయుడు, వికలాంగుల సంఘం అధ్యక్షులు వెంకటపతి, డివైఎఫ్ఐ మహిళా నాయకురాలు కళావతి, మాధవి, కృష్ణవేణి, స్నేహలత, రమాదేవి, అరుణ, సోనియా, రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి విద్యార్థుల పట్ల మానవత్వం చాటుకున్న పులి ప్రకాష్ రెడ్డి

**బనగానపల్లె ప్రతినిది (కొలిమిగుండ్ల)ప్రజా జ్యోతి మార్చి 17** కొలిమిగుండ్ల మండలం గొర్విమాని పల్లి ఎం.పీ.టీ.సీ పులి ప్రకాష్ రెడ్డి 10వ, తరగతి విద్యార్థుల పట్ల తన ఔదార్యాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు. గొర్విమాని పల్లి గ్రామానికి చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయటానికి గొర్విమాని పల్లి నుంచి అంకిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి రావాల్సి ఉంది. పరీక్షల సమయంలో గ్రామం నుంచి అంకిరెడ్డి పల్లెకు బస్సు సౌకర్యము అందుబాటులో లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు సరి అయిన సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడే పరిస్థితిని అర్థం చేసుకొని మానవత్వంతో ఆలోచించారు. మార్చి 16 వ తేదీ ప్రారంభమైన తెలుగు పరీక్ష నుండి చివరి పరీక్ష వరకు పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి రోజు వాహనానికి వెయ్యి రూపాయలు బాడుగ చొప్పున ఏడు పరీక్షలకు ఏడు వేల రూపాయలు ఖర్చుతో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. దీంతో గొర్విమాని పల్లి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న



17 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ వాహనములో గ్రామం నుంచి పరీక్ష కేంద్రానికి నేరుగా సకాలంలో చేరుకోవడం, పరీక్ష ముగిసిన వెంటనే అదే వాహనంలో తిరిగి గ్రామానికి చేరుకునే సదుపాయాన్ని పులి ప్రకాశ్ రెడ్డి ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎం.పీ.టీ.సీ పులి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాగువాడ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనఖీ చేసిన ఎంజీఆర్.

**తేది. 17/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ :** పాతపట్నం విద్యార్థులతో కలసి భోజనం చేసిన ఎమ్మెల్యేమెనూ లో పెరుగుకు బదులుగా మజ్జిగ పెట్టడంపై ఆగ్రహం. విద్యార్థినులకు సరిపడినంత భోజనం వడ్డించాలని ఆదేశం.మెనూ సక్రమంగా అమలు చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక.పాఠశాల పరిసరాలు అపరిశుభ్రతపై అసంతృప్తి.పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక ప్రోత్సాహం ఉంటుందని భరోసా.పాతపట్నం మండలం,కాగువాడ మహాత్మా జ్యోతిబా పులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనఖీ చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబెర్ మామిడి గోవిందరావు ,పాఠశాలలో



విద్యార్థినులకు అందిస్తున్న మెనూ మరియు విద్య,వసతి పై ఆరా తీశారు అలాగే మెనూలో పెరుగుకు బదులుగా మజ్జిగ పెట్టడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు అదేవిధంగా పిల్లలు అడిగినంత భోజనం వడ్డించాలని సూచించారు,పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు అనంతరం విద్యార్థునులతో కలసి



భోజనం చేసిన ఎమ్మెల్యే 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు నగదు ప్రోత్సాహకాలు ఉంటాయని భరోసా కల్పిస్తూ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

**తేది. 17/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ :** పాతపట్నం ఫేర్వెల్ పార్టీకి ?20,000 వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గ కేంద్రం గవర్నమెంట్ మోడల్ డిగ్రీ కాలేజీలో విద్యార్థుల కోసం నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాతపట్నం నియోజ కవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షిస్తూ, వారి ప్రోత్సాహార్థం ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహణకు ?20,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు విద్యార్థులు



కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారాలని సూచించారు.కళాశాలలో నిర్వహించిన ఈ ఫేర్‌వెల్ కార్యక్రమంలో డాన్స్, మ్యూజిక్, లంచ్ కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. విద్యార్థులు



సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు అన్నదాత సుఖీభవ కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం

**– మండల కన్వీనర్ కాసిం వలి**

**నందవరం మార్చ్ 17 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని నది కైరవాడి గ్రామం లో రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులకు అన్నదాత సుఖీభవ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం టీడీపీ మండల కన్వీనర్ ఖాసీం వలి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ మండల కమిటీ సభ్యులు కలిసి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతుల ఖాతాలలో జమ అయినటువంటి ఆరువేల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రైతుల పెట్టుబడి సాయం కింద ఒక సంవత్సరానికి రూ. 20,000 ప్రకారం రైతుల ఖాతాలలో మూడు విడతలుగా జమ చేయడం జరిగినదని అన్నారు. రైతులకు బిందు సేద్యం ద్వారా 90% సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పించడం అరటి బ్లాక్ బెర్రీ పొగాకు గవర్నమెంట్ ధర కొనుగోలు చేయడంతో పాటు సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా పెట్టుకొని మా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీ.వీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో నందవరం మండలం లో దాదాపు గ్రామాలలో ఐదు కోట్లతో సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగింది . అదేవిధంగా అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిషన్ యోజన పథకం కింద మండలంలో 12739 రైతుల ఖాతాలలో దాదాపు 7 కోట్ల 32 లక్షల రూపాయలు జమ చేయడం జరిగినది . మండల పార్టీ తరఫున మా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి, పవన్ కళ్యాణ్ గారికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి రైతుల తరఫున



ధన్యవాదాలు తెలుపుకొనుచున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ కురువ వీరేష్, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్ చార్జ్ లు క్లస్టర్ ఇన్ చార్జ్లు మరియు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతపై బాపట్లలో నిరసనలు

**బాపట్లలో నాయకుల ఘాటు విమర్శలు**

**బాపట్ల మార్చి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా నిరసనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లాలోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.బాపట్ల టౌన్ ఫ్లైఓవర్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున, బాపట్ల నియోజకవర్గ ఇంచార్జి కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి పీటా నాగ మోహన్ కృష్ణ, అద్దంకి నియోజకవర్గ ఇంచార్జి చింతలపూడి అశోక్ కుమార్, వేమూరు నియోజకవర్గ ఇంచార్జి వరకుటి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున మాట్లాడుతూ, తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను విస్మరించి పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.



తిరుమలలో జరుగుతున్న అనుచిత పరిణామాలను అడ్డుకోవాల్సిన వారు వాటిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహారంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆయనను పదవి నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాపట్ల నియోజకవర్గ ఇంచార్జి కోన రఘుపతి మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశంలోని అన్ని రాష్ట్రాలకు వర్తిస్తున్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రాజ్యాంగాన్ని పట్టించుకోనట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తిరుపతి లడ్డు వ్యవహారంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి ముట్టికాయలుగా మారాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ప్రతిపక్షాలపై దాడులు చేయడం మానుకోవాలని సూచించారు.అలాగే బి.ఆర్. నాయుడు ను తక్షణం చైర్మన్ పదవి నుండి తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో తిరుపతి దేవస్థానం విలువలు, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇతర నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి వైఎస్ఆర్‌సీపీ ఈ నిరసనలను చేపట్టిందని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అయ్యప్ప స్వామి బంగారు తొడుగుకీ విరాళం ఇచ్చిన వడ్లమూడి



**కనిగిరి మార్చి 17 ప్రజాజ్యోతి :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కి బంగారు తొడుగుకి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి సౌజన్యంతో వడ్లమూడి నాగేంద్రరావు అయ్యప్ప స్వామి వారి బంగారు తొడుగుకి 1,51,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో వెలసి ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా లు వడ్లమూడి నాగేంద్ర ను దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రాజెక్టు మాజీ చైర్మన్ సుంకర సత్యం, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ ఫిషర్మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, కాకర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మొల్లమాంబ జయంతి




**గుంతకల్లు మార్చి 17 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి గుంతకల్లు తెలుగు మరియు ఇంగ్లీష్ శాఖల ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య హాజరై మొల్లమాంబ చిత్రప టానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ తెలుగులో మొట్టమొదటి కవయిత్రి మొల్ల ఈమె రామాయణం రచించారు. ఈ కావ్యం 871 పద్య గద్యాలతో కూడు కున్నదని సరళమైన పద్ధతిలో అందరికీ అర్థవంత మయ్యే విధంగా రామాయణా న్ని తీర్చిదిద్దారని తెలియజేశా రు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవిశంకర్ శర్మ మాట్లాడు తూ ప్రాచీన సాంప్రదాయ సాహిత్యంలో మణిపూస వంటిది రామాయణం ఆదర్శప్రాయుడై న శ్రీరామచంద్రుని జీవితాన్ని భారతీయులు ఆదర్శవంతంగా తీసుకొని వ్యక్తిత్వాలను పెంపొందించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సి. బాలకృష్ణ ఇంగ్లీష్ శాఖ అధ్యక్షులు డాక్టర్ ఆర్. నాగరాజు ఇతర అధ్యా పకులు సురేష్, అరుణ జ్యోతి, వనజమ్మ, నారాయణ, దేవి చైతన్య , గోపి నాయక్, ఎం. వనజ , మునిస్వామి, భీమ లింగయ్య మరియు విద్యా ర్థులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో సందడిగా పదో తరగతి పరీక్షలు




**బనగానపల్లె ప్రతినిది కొలిమిగుండ్ల ప్రజా జ్యోతి మార్చి 17 :** కొలిమిగుండ్ల మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని నాలుగు కేంద్రాల నుంచి మొత్తం 540 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఎంఈఓ అబ్దుల్ కలాం వెల్లడించారు. ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని తమ గదులు, రోల్ నంబర్లను వెతుక్కునేందుకు ఆసక్తి చూపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం భారీగా తరలిరావడంతో పరీక్ష కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# ఎండల తీవ్రత... గడ్డి వాముల వద్ద జాగ్రత్త

**రైతులు గడ్డివాముల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలి**

**ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**




**హొళగుంద, మార్చ్ 17, ప్రజా జ్యోతి న్యూస్**–వేసవి కాలంలో పెరుగుతున్న ఎండలు తీవ్రత దృష్ట్యా రైతులు పశువుల కొరకు ఏర్పాటు చేసుకున్న గడ్డివాముల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉండడంతో పాటు ఏదైనా ఎలక్ట్రికల్ వైర్ల రాపిడి వలన అగ్ని ప్రమాదాలు ఏర్పడి గడ్డివాములు తగలబడి,రైతులకు నష్టం చేకూరే అవకాశాలు ఉన్నందువలన, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ గడ్డివాములు పైన ఎటువంటి కరెంటు వైర్లు లేకుండా చూసుకుంటూ, గడ్డివాములు పైన తగిన కవర్లుతో కప్పి గడ్డివాముల వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101 కి గాని లేదా ఫైర్ కంట్రోల్ నెంబర్.o91 91001 08101 కు గాని సంప్రదించాలని పేర్కొన్నారు.

# జవహర్ నవోదయ పరీక్షలో ప్రతిభ చాటిన భవ్యశ్రీ.



**తేది. 17/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ :** పాతపట్నం మండల పరిషత్ ఆదర్శ ప్రాధమిక పాఠశాల తామర విద్యార్థి యాబాజి భవ్యశ్రీ అనే విద్యార్థిని నేడు విడుదలైన జవహర్ నవోదయ పాఠశాల 6వ తరగతి చదివేందుకు ఎంపిక కాబడింది. ఈమె చిన్నతనంలో తండ్రి మరణించారు. తల్లి హైదరాబాద్ లో కూలిపని చేస్తూ కుటుంబ పోషణ చేస్తుంది.విద్యార్థిని ప్రస్తుతం అమ్మమ్మ దగ్గర ఉంటూ తామర పాఠశాలలో చదువుకుంటుంది.ఈ విద్యార్థిని నవోదయ ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు మోహిని, రవి, పుష్పలత, కృష్ణారావు, దుర్గా రావు గార్లతో పాటుగా గ్రామస్థులు కూడ చిన్నారిని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పండుగ పూట 'సిలిండర్' షాక్.. గ్యాస్ కోసం సామాన్యుల తిప్పలు....!



**హోళగుంద, మార్చ్ 17,ప్రజా జ్యోతి న్యూస్:-** పవిత్ర రంజాన్, బక్రీద్ పండుగల వేళ హోళగుంద మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత సామాన్య వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పండుగ వంటల కోసం గ్యాస్ అత్యవసరమైన సమయంలో, సిలిండర్లు సకాలంలో అందక వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్యాస్ బుక్ చేసుకున్నా రోజుల తరబడి డెలివరీ కాకపోవడంతో వినియోగదారులకు నిరీక్షణ తప్పడం లేదు.దీంతో వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరగాల్సి వస్తోంది.పండుగలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం జరగకుండా చూడాలని, గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మరియు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని హోళగుంద వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇండస్ట్రీ డెవలప్మెంట్ పాలసీ కింద TATA V-50 వాహనం అందజేసిన ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు మార్చ్ 17(ప్రజా జ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇండస్ట్రీ డెవలప్మెంట్ పాలసీ ద్వారా 45% సబ్సిడీతో అందిస్తున్న టాటా ఎ-50 వాహనాన్ని ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన నాగరాజు కి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీ / ఎస్టి వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇలాంటి పథకాలను వినియోగించుకోవాలని, ఆసక్తి కలిగిన యువత ముందుకు రావాలని సూచించారు.ఈ లోన్ ప్రక్రియలో పూర్తిస్థాయి సహకారం అందించిన ణ×జజ× కోఆర్డినేటర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. పరిశ్రమల స్థాపనలో సీ / ఎస్టి యువతకు ణ×జజ× సంస్థ సహకారం ఎంతో అవసరం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కర్ని కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ మాచని మహేష్ , టౌన్ బ్యాంకు డైరెక్టర్, నాయకులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి

## హెబ్బటం గ్రామం నుండి కురుకుంద గ్రామానికి పైపులైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి

## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే విరుపాక్షి



**హోళగుంద, మార్చి 17, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు మండల పరిధి లోని కురుకుంద గ్రామం లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్య ను పరిష్కరించేందుకు తక్ష ణమే తగిన చర్యలు తీసు కోవాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ.సిరి ఐఏఎస్ కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోళగుంద మండల పరిధిలోని హెబ్బటం నుండి కురుకుంద గ్రామానికి త్రాగునీటి పైపు లైన్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని, పైప్లైన్ కోసం రూ.59 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చారు.ఎమ్మెల్యే విరుపాక్షి విన్నపంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ పాఠశాల (KGBV)సీట్లు పెంచాలి

## విద్యార్థుల వలసలు నివారించాలి

## తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాలు




**ఎమ్మిగనూరు మార్చ్ 17 (ప్రజా జ్యోతి ):** కర్నూలు జిల్లాలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ పాఠశాలల సీట్లు పెంచాలని ఎమ్మిగనూరు ఎమ్మార్వో శ్రీనివాసులకు కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా RAVF నాయకులు ఖాజా కృష్ణ PRSYF నాయకులు రఘునాథ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు దరఖాస్తు చేసుకున్నటువంటి విద్యార్థులందరికి సీట్లు ఇవ్వాలని అదేవిధంగా కర్నూలు ప్రాంతం వలసలు ప్రాంతం తల్లిదండ్రు వలసలకు వెళ్లి వారి జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటారు వలసలకు వెళ్లే సమయంలో విద్యార్థులను ఎక్కడ వదిలి వెళ్లాలో తెలియక విద్యార్థులను కూడా తల్లిదండ్రుల వెంటనే తీసుకు వెళ్లడం జరుగుతుంది. కర్నూల్ ప్రాంతంలో అక్షరాస్యతలో రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతమని ఈ ప్రాంతంలో బాల్య వివాహాలు నిరక్షరాస్యత నెలకొన్న పరిస్థితి ఉంటుంది కాబట్టి మా ప్రాంత ప్రజలు వలసలకు వెళ్లడం వలన అరకుర చదువులతో వారి విద్యార్థుల జీవితాలు ముగిసి పోవడం జరు గుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కస్తూర్బా పాఠ శాలకు అప్లై చేసుకున్నటువంటి ప్రతి విద్యార్థి కాకుండా లిమి టెడ్ సీట్లు ఉండటం వలన కొంతమంది విద్యార్థులకు మాత్ర మే సీట్లు రావడం జరుగుతుంది సీట్లు రాని విద్యార్థులు మొత్తం వలసలకు వెళ్లడం జరుగుతుంది దీనిని బట్టి చూస్తే బాల కార్మికులుగా తయారు కావడానికి అవకాశాలు ఇదే కాకుండా కొంతమంది చిన్న వయసులోనే బాల్యవివాహాలు కూడా చేయడం జరుగుతుంది కావున పై అధికారులు దీనిపై స్పందించి కర్నూల్ విద్యార్థినీయుల జీవితాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వీరేష్ ఉరుకుంద తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల పై గుదిబండ మోపిన మోడీ...

## పండగలు పరీక్షలు దృష్టిలో పెంచుకుని గృహ, హాస్టల్స్ వినియోగదారులకు సిలిండర్లు పంపిణీ చేయాలి

## యుద్ధం సాకుతో గ్యాస్ సిలిండర్ లను కృత్రమ కొరత సృష్టించి బ్లాక్ లో విక్రయిస్తున్న ఏజెన్సీల పర్మిషన్ ను రద్దు చేయాలని హెచ్ పీ గ్యాస్ ఆఫీస్ ముందు ధర్నా: సిపిఐ




**ఎమ్మిగనూరు మార్చ్ 17 (ప్రజా జ్యోతి ):** పండగలను పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సిలిండర్ బుక్ చేసుకున్న గృహ మరియు హాస్టల్స్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చెయ్యాలని,అదేవిధంగా యుద్ధం సాకుతో కృత్రిమ కొర త సృష్టించి బ్లాక్ లో సిలిండర్లు విక్రయిస్తున్న ఏజెన్సీల పర్మిషన్ ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో గీతా మందిరం సమీపంలో ఉన్న హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకి గిఫ్ట్ గా మహిళపై భారం మోపెందుకే గ్యాస్ ధరలను అమాంతంగా పెంచారని, వంటగ్యాసు పై 60 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ బండపై 115 రూపాయలు పెంచడం దుర్మార్గమన్నారు. ముఖ్యంగా ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండగల్లో గ్యాస్ ధర పెంచి గిఫ్ట్ ఇచ్చిన మోడీకి 2029 ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఆంధ్రలో గ్యాస్ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న కూడా ధరలు పెంచి ఆదానీ అంబానీలకు కార్పొరేటర్ వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్యాస్ ధరలు పెంచడం అంటే సామాన్య ప్రజలపై భారం మోపడమేనని, పెంచిన గ్యాస్ ధర తక్షణమే ఉపసంహరించుకొని సిపిఐ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడి రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారిందని విమర్శించారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయిందని ఆయన అన్నారు. మోడీ దేశ భవిష్యత్తుని ట్రంప్ కాళ్ళ దగ్గర పెట్టేసారని ఏద్దేవా చేశారు. నేడు ఆ భారాన్ని ప్రజలపై నెట్టడం ఘోరమని ఇప్పటికే నిత్యవసరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు ములిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చందంగా ఉందన్నారు. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందని అంతేకాకుండా అసంఘటిత రంగ కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్ కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న ఒకటిన్నర రోజుకే అందించాలని చెప్తున్న అందుకు విరుద్ధంగా ఏజెన్సీ లు కృత్రిమ కొరత సృష్టించి గ్యాస్లను బ్లాక్లో 1500 నుండి 2000 రూపాయల వరకు అమ్ముతున్నారని వారి ఆవేదం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదావలి, తిమ్మా గురుడు, మల్లికార్జున గౌడ్,మాలిక్, వీరేష్, నరసింహులు, హుస్సేన్,నరసప్ప,గోపాల్, దస్తగిరి, వీరేంద్ర, వీరాంజిగౌడ్, నాగరాజు,ప్రభు,రాజు,సుంక న్న, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులు వాడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

-జమాల్ ఖాన్



**చింతూరు.మార్చి 17ప్రజాజ్యోతి :** ప్రతి ఒక్క రైతు స్వయంగా తమ పొలాల్లో కృత్రిమంగా సేంద్రీయ ఎరువులు తయారు చేసుకుని ఆరోగ్యకరమైన పంటలను పండించుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని మండల తెలుగుదేశం అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ కారం గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన రైతు సభలో ఆయన అన్నారు. ఎన్నడూ లేని విధంగా క్యాన్సర్ థైరాయిడ్ బిపి షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని వీటన్నిటికీ కారణం రసాయానికి ఎరుగలను విచ్చలవిడిగా వాడటంతో మనిషి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. అలాగే నీటి భద్రత కు ప్రతి ఒక్కరూ గుంటలు ఏర్పాటు చేసుకోవాలని సమాజంలో మారుతున్న ఆహారపు అలవాట్లను అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులను మార్చుకోవాలని పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడును పొందవచ్చు అన్నారు. అనంతరం ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం కరపత్రాలను అందజేసి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాలమన్ రాజు, అగ్రికల్చర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వాహనంలోనే ప్రసవం చేసిన 108 సిబ్బంది



**చింతూరు మార్చి 17ప్రజాజ్యోతి :** మండలంలోని మధుగూరు గ్రామంలో మడకం సుబ్బమ్మ (26) అనే నెలలు నిండిన బాలింతను చింతూరు ఆస్పత్రికి 108 వాహనం ద్వారా మదుగూరు నుండి చింతూరుకు తరలిస్తుండగా కల్లేరుకు మధుగూరు గ్రామాల మధ్య పురిటి నొప్పులు రావడంతో 108 వాహనం లో ఉన్న సిబ్బంది ఈఎంటి అరుణ, పైలట్ సురేష్, ఆశ వర్కర్ లక్ష్మి సహాయంతో కాన్పు చేశారు. ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమం.. అనంతరం వారిని చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్

## - 108 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు




**రాయచోటి మార్చి 17 ప్రజా జ్యోతి :** రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల యాజమాన్యం శ్రీ సాయి విద్యాసంస్థల అధినేత కే పి వి సుబ్బయ్య, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే సాయి నీరజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ప్లేస్మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వహించిన జాబ్ మేళాలో డిక్సన్, టీవీఎస్ ట్రైనింగ్ అండ్ సర్వీసెస్, ఫాక్స్ కాన్ , వేబస్టో రూఫ్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , రాయల్ ఎన్ఫీల్డ్ , విట్టర్ ఎలివేటర్ కాంపోనెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని ఎంపిక ప్రక్రియ నిర్వహించాయి.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ, మొత్తం 174 మంది విద్యార్థులు ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో పాల్గొనగా, వారిలో 108 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ. 3 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు వేతనం లభిస్తుందని వివరించారు.విద్యార్థులలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించేందుకు మొదటి సంవత్సరం నుంచే లాజికల్ థింకింగ్, అర్థమెటిక్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని ఆయన చెప్పారు.ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ కె. ఇంతియాజ్, సి.ఎస్.ఇ విభాగాధిపతి పీ. సుబహాన్, మెకానికల్ విభాగాధిపతి పీ. శ్రావణ్, ఏ ఇ డి ఎస్ డాక్టర్ ఏ నరేష్ ,సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర, ఈసీఈ విభాగాధిపతి ఏ. కరుణాకర్, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొవ్వూరులో తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు ఇసుక ర్యాంపులు మద్యం దుకాణాలపై పరస్పర ఫిర్యాదులు







. పరిస్థితులపై గుర్రుగా ఉన్న పార్టీ అధిష్టానం

**తాళ్లపూడి, మార్చి 17, ప్రజాజ్యోతి న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గంలో ఉన్న తెలుగు తమ్ముళ్లలో వర్గ విభేదాలు రోజు రోజుకు పెరిగి పరస్పరం ఒకరిపై ఒకరు పరంపర ఫిర్యాదుల పర్వం కొనసాగుతుంది. ఈ ఫిర్యాదుల వలన అధికారులకు, నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. దీనితో పార్టీ అధిష్టానం కూడా సీరియస్ గా ఉన్నట్లు సమాచారం గత కొద్దిరోజులుగా తాళ్లపూడి మండలంలో ఉన్న ఒక ఇసుక ర్యాంపు నిర్వహణలో తలెత్తిన వివాదం తారాస్థాయికి చేరింది. అయితే ఆ గ్రామానికి చెందిన సమస్యను తీసుకొచ్చి పక్క గ్రామాలకు ఆపాదిస్తున్నారని ఒక వర్గం పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ లో టిడిపి నాయకులు నిర్వహించే ఇసుక ర్యాంపులు, మద్యం షాపులపై మరో వర్గం వారు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఔరంగాబాద్ నుండి తాళ్లపూడి వరకు ఇసుకను అక్రమంగా పెద్ద పెద్ద డ్రిజ్జర్ల ను ఉపయోగించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక ర్యాంపులో కార్యకలాపాలు నిర్వహించాలన్న నిబంధనలు తుంగలోకి తొక్కి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతుందని అలాగే తాడిపూడి గ్రామంలో ఏలూరు జిల్లాకి కేటాయించిన ఓపెన్ రీచ్ లో నదీ గర్భంలోకి చట్రు వేసి 20 అడుగుల లోతు భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిపిస్తున్నారని ఏలూరు జిల్లాకు మాత్రమే వెళ్ళవలసిన ఇసుకను పక్క జిల్లాకు అమ్ముకొని ర్యాంప్ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు . అనంతరం తాళ్లపూడి మరియు కొవ్వూరులో ఉన్న వైన్స్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని మద్యం షాపులు నిర్వహించే వారే బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఎప్పటి నుంచో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతుంది ఇలా సొంత పార్టీ వారే ఫిర్యాదు చేయడం వలన ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అని ప్రజలు వేచి చూస్తున్నారు ఈ ఫిర్యాదులన్నిటికీ నియోజకవర్గం లో ఉన్న అగ్ర నాయకులు కలుగజేసుకుని సమస్యకు పరిష్కారం చూపుతారో లేదో వేచి చూడాలి

# పట్టణ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ భవాని

**గుంతకల్లు మార్చి 17 (ప్రజా జ్యోతి):** గత ఐదు సంవత్సరాల నుండి గుంతకల్లు మునిసి పాలిటీ అభివృద్ధి కోసం కృషిచేసిన సాటి కౌన్సిలర్లకు, అధికా రులకు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్. భవాని కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక వార్డులో కౌన్సిల్ సభ్యురాలుగా ఎన్నికై న ఆమెను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్న మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామి రెడ్డి, వైసీపీ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్న బాబు లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం తో ఆమె పదవి కాలం ముగియ డంతో గత ఐదు సంవత్సరా లలో ఆమె గుంతకల్లు మున్సిపాలిటీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరులతో పంచుకున్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 37 వార్డుల్లో నిష్పక్షపాతంగా ప్రభుత్వం నిర్దేశాల మేరకు కేటాయింపులలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా అన్ని వార్డుల అభివృద్ధి కోసం కృత్తి చేశానన్నారు. అయితే దురదృష్టవంతు కొన్ని వార్డులలో చాలా డాక్యుమెంట్ వర్కులు వాయిదాలలో ఉంటూ అభి వృద్ధి సాధ్యం కాకపోవడం దురదృష్టకరమన్నారు. మున్సిపాలిటీ ఆదాయం ఖజానాకు జమైన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి తిరిగి మంజూరు కావడం ఎంత కష్టతరమైందో అందరికీ తెలుసు అన్నారు. ఈ కారణం గా కొన్ని వార్డులలో అభివృద్ధి పనులు నిలిచిపోవడం బాధాక రమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రి ఎడిట్, ఆడిట్ జరుగుతున్న పద్ధతిలో అవినీ తికి ఎటువంటి చోటు లేదని ఆమె ఉద్ఘటించారు. గతంలో మూడు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం, రెండేళ్లగా టిడిపి ప్రభుత్వం గొంతుకల మున్సిపాలిటీకి నిధులు కేటాయించడం లో పూర్తిగా అన్యాయం జరిగిందని ఈ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంట్రాక్టులో పూర్తిగా నష్టపోయారని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు వచ్చేటువంటి ఆదాయాన్ని జమ కట్టి నిధులు మంజూరు చేయడం వల్ల మున్సిపాలిటీ లో అభివృద్ధి చెందవని కొన్ని నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకున్నప్పుడే మున్సిపాలి టీలు అభివృద్ధి చెందాయని ఆమె అన్నారు. మున్సిపాలిటీ కరెంటు బిల్లులలో సింహభా గం విద్యుత్ బిల్లుల చెల్లింపు లకే సరిపోతుందన్నారు. ఈ కారణంగా మునిసిపాలిటీకి సరిపోయినటువంటి నిధులలో అత్యవసరమైన మురుగు కాలువలు నిర్వహణ, నిర్మా ణం, చెత్త కుండీల నిర్వహణ భారంగా మారి అప్పలలో కూరుకుపోతున్న అన్నారు. ప్రజలకు అవసరమైన అత్యవ సర సమయాలలో కనీసం నిర్మాణాలు చేపట్టలేని దుస్థితి లో మున్సిపాలిటీ మారిపోవ డానికి కారణం ప్రభుత్వాల నిర్లక్ష్యమన్నారు. మున్సిపాలి టీ విద్యుత్





బిల్లులను ప్రభు త్వం చెల్లిస్తే మున్సిపాలిటీలో నూరు శాతం అభివృద్ధి చెందు తాయని ఆమె గట్టిగా వ్యాఖ్యా నించారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుత్తి తదితర పంచాయతీలలో 80 అడుగు ల రోడ్లు, నూరు అడుగులు రోడ్ల నిర్మించి పట్టణ అభివృ ద్ధికి కృషి చేస్తుంటే గుంతకల్లు మున్సిపాలిటీ పూర్తిగా వెనుక బడిపోయింది అన్నారు. ఫోర్ట్ లైన్ నుండి కన్యక పరమేశ్వరి దేవాలయం వరకు రోడ్డు విస్తర ణకు నిధులు కేటాయించిన అనేక రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వల్ల ఆగిపోయింది అన్నారు. బీరప్ప గుడి నుండి రైల్వే స్టేషన్, కూరగాయలు మార్కెట్ నుండి మిల్లు ఏరి యా రోడ్ల వెడల్ కోసం పట్టణంలో మరిన్ని రోడ్ల కోసం పట్టణ అభివృద్ధి ప్రణాళిక కోసం దాదాపుగా 400 కోట్లు అవసరం అవుతాయని ప్రస్తుతం అధికారంలో ఉన్నటు వంటి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించు కొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గత 15 సంవత్సరాల క్రితం 15 రోజులకు ఒకసారి 20 రోజులకు ఒకసారి నీరు అందించేటువంటి దుస్థితిలో ఉన్న కారణంగా గుంతకల్లు పట్టణ ప్రజల త్రాగునీటి సమ స్యలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి దృష్టి కి తీసుకు వెళ్లడంతో ఒక్కరోజులోనే సమస్యను పరిష్కరించి కోట్లాది రూపాయల అడిషనల్ వాటర్ సమ్మర్ స్టోరీస్ ట్యాంకు ను నిర్మాణాలకు నిధులు విడుదల చేశారన్నారు. రెండు నీటి నిల్వ ట్యాంకుల ద్వారా ప్రతిరోజు అర్థగంట సేపు ప్రతి ఇంటికి నీరు ఇవ్వడానికి అవకాశమున్న 45 సంవత్స రాల క్రితం ఏర్పాటు చేసిన పైప్లైన్ ద్వారా ఐదు రోజుల నుండి ఏడు రోజులు వరకు ఒక్కసారి మాత్రమే అందిస్తు న్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాత పైప్ లైన్ ద్వారా ప్రజలు ఇక్కట్లు పాలవుతు న్నారు ఇందుకోసం నిధులు సాధించడానికి ప్రస్తుత ఎమ్మెల్యే కృషి చేయాలని ఆమె విలేఖరుల సమావేశం ద్వారా కోరారు. ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్, నూతనంగా రాబో యే పాలకమండలి ప్రజా సమ స్యలను దృష్టిలో ఉంచుకొని పట్టణ వ్యాప్తంగా పైప్ లైన్లను ఆధునికరించాల్సిన అవసరా న్ని దృష్టిలో ఉంచుకొని పట్టిన ప్రజల అవసరాలను తీర్చాలని ఆమె స్థానిక ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారు లు అభివృద్ధి చెందిన వార్డుల నే కాకుండా పట్టణ శివారులో విస్తరించిన వార్డులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. అమృతం 1, అమృతం 2 పథకాలను కూడా సద్విని యోగం చేసుకో వడంలో మున్సిపాలిటీ తీవ్రంగా విఫల మైందన్నారు. పట్టణ విస్తీర్ణం 11 ఎకరాలు విస్తరించడంతో విస్తరించడంతో శానిటేషన్ వర్కర్లు తగ్గిపోయారని15 సంవత్సరాల క్రితం ఉన్న శానిటేషన్ లో 235 మంది ఉన్నారు అన్నారు. ఇందులో శాశ్వత కార్మికులు, ఔట్సోర్సిం గ్ కార్మికులు, రోజు వేతన కార్మికులు ఉన్నారన్నారు. ఇందులో శాశ్వత కార్మికులు పదవి విరమణ పోయిన వారి స్థానంలో రిక్రూట్మెంట్ జరగక పోవడం వల్ల కార్మికుల సంఖ్య తగ్గిపోయింది అన్నారు. ఈ కారణంగా విస్త రించిన పట్టణా నికి అనుకూలంగా కార్మికులు లేకపోవడం వల్ల పారిశుధ్యం సమస్యలు విపరీతంగా పెరిగి పోయాయి అని ఇందుకు నేడు అధికారంలో ఉన్న గత ప్రభు త్వాలు కూడా కారణమన్నా రు. పట్టణ శివారులో విస్త రించిన 4 వేల చదరపు గజాల లో ఉన్న ఎటువంటి రోడ్లు, మురుగు కాలువలు, తాగునీ టి పైప్లైన్లు అమర్చకపోవడం వల్ల ఆయా ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం మున్సిపాలిటీకి మరింత భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు పట్టణంలో ఉన్న సమ స్యలను నిశితంగా పరిశీలించి వాటి సమస్యలకు కృషి చేయా లని ఆమె అధికారులను ప్రస్తుత అధికారంలో ఉన్నటు వంటి ఎమ్మెల్యేను కోరారు.

# రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి, మార్చ్ 17, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం తాడిపూడి, పోచవరం గ్రామాలలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నేరుగా రైతుల ఇళ్లకు వెళ్లి రైతుల ఖాతాలోకి నగదు జమ అయ్యాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటి చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. వ్యవసాయానికి యాంత్రీకరణ జోడించి అధిక దిగుబడుల సాధనకు కృషి చేయాలని రైతులకు సూచించారు. అధిక ఎరువులు, పురుగుమందులు వినియోగించి భూమి సారవంతం కోల్పోయేలా చేయొద్దని తెలిపారు. సేంద్రియ ఎరువులు ఎక్కువగా వినియోగించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం రైతుల సంక్షేమం పక్కన పెట్టిందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ యంత్రాలు రాయితీపై ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కూటమి





ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి,కంఠమణి రామకృష్ణ , తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, వ్యవసాయ శాఖ ఏడి సిహెచ్ శ్రీనివాస్, మండల అగ్రికల్చర్ అధికారి రుచిత,టిడిపి మండల అధ్యక్షుడు,సిద్దా దుర్గాప్రసాద్ , టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, కొటారు వెంక ట్రావు, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్,బిషప్ గెడ్డం విలియమ్స్,బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ , చలపాటి ప్రకాష్,నామా నరేంద్ర కుమార్, కూచిపూడి గణపతి , జనసేన తాళ్లపూడి మండల ప్రధాన కార్యదర్శి చెవ్వూరి రాము,తాడిపూడి సొసైటీ సెక్రెటరీ బొర్రా రామచంద్రం, ,తిరుమలశెట్టి సత్యనారాయణ, చింతపల్లి బుజ్జియ్య , అన్నమరెడ్డి రమణ, దుగ్గిరాల శ్రీనివాస్ ,గ్రామ సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

జెకెసి ట్రస్ట్ ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు ఏర్పాటు

చైర్మన్ జమాల్ ఖాన్




**చింతూరు మార్చి 17 :** నిమ్మలగూడెం గ్రామంలో త్రాగునీటి ఎద్దడి కారణంగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు వారి అభ్యర్థన మేరకు జే కే సి ట్రస్ట్ ఆధ్వర్యంలో జమాల్ ఖాన్ త్రాగునీటి బోరును ఏర్పాటు చేశారు. వేసవికాలం నీటి ఎద్దడి అధికంగా ఉండటంతో ప్రజలు త్రాగునీటి ఇబ్బందులకు గురికాకుండా బోరును ఏర్పాటు చేశామని త్రాగునీటిని పౌరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నీటి వృధాను అరికడుతూ దీర్ఘకాలంగా బోరు పనిచేసేలా గ్రామస్తులందరూ వారి సహకారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని ఆయన ఈ సందర్భంగా గ్రామస్తులను కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు నిమ్మలగూడెం గ్రామస్తులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇనుమూరు గ్రామస్తులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలి

–ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ వరకు రెండు రోజులు పాదయాత్ర పాదయాత్ర–




**బుట్టాయగూడెం మార్చి 17(ప్రజాజ్యోతి):–** ఇనుమూరు గ్రామస్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, పోడు భూముల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసి గిరిజన సంఘం బుట్టాయగూడెం మండల కమిటి ఇనుమూరు నుండి ఐటిడిఎ కెఆర్ పురం వరకు మార్చి రెండు రోజుల పాదయాత్రను మంగళవారం ఇనుమూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి మాట్లాడుతూ పోడు భూములు,ఎల్ టి ఆర్,1/70 చట్టాల భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన చట్టాల ప్రకారం ఆదివాసీలకు పూర్తి హక్కులు కల్పించాల్సిన ప్రభుత్వం, వాటిని అమలు చేయడంలో విఫలమైందని వారు విమర్శించారు. వివాదాల్లో ఉన్న భూములను, 1/70 చట్టం భూములను ఆర్ అండ్ ఆర్ లో కొనుగోలు చేయడానికి ఆపాలని అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ఆదివాసీలకు పటాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు అన్నారు. ఇనుమూరు గ్రామస్తులు,నాయకులపై నమోదైన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. గత ఆర్డిఓ ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్లను రద్దు చేసి గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరరావు, కారం భాస్కర్ ,చుంద్రు బుల్లమ్మ, కారం ముత్యాలరావు, భీమరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి వెంకట్రావు, మడివి చలపతిరావు ఎం శ్రీదేవి, పి అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళిత భూములు అన్యాయంగా ఆక్రమన



**బనగానపల్లె ప్రతినిది (అవుకు )ప్రజా జ్యోతి మార్చి 17 :** దళిత భూములను అన్యాయంగా ఆక్రమించడం సమంజసం కాదు... భోధనం. బాల నాగన్న హెచ్చరిక... అవుకు మండలం పరిధిలోని సింగన పల్లె గ్రామానికి చెందిన ఎస్సీ మాల కులానికి చెందిన వ్యక్తుల పొలంలో. కొంతమంది అగ్రకులానికి చెందిన వ్యక్తులు దౌర్జన్యంగా, అతి దుర్మార్గంగా, వారి భూములను లాక్కోవడం అనేది, హీనమైన చర్యా, అని నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యుడు భోధనం. బాల నాగన్న తీవ్రంగా ఖండించారు. స్థానిక అవుకు ఎమ్మార్వో గారిని సంప్రదించి పొలం పూర్వాపురాలు పరిశీలించామని సర్వేర్ తో మాట్లాడి వాటి కొలతలు కూడా త్వరలో వేయించి దళితులకు తగిన న్యాయం కల్పిస్తామని ఆయన భరోసా కల్పించారు. ఆయనతోపాటు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు సింగనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు

## పాతకోట గ్రామ రహదారి అసంపూర్తి పనులపై స్పందనకార్యక్రమంలో ఫిర్యాదు చేస్తాను.

బి.జె.పి నాయకుడు సింహాద్రి వెల్లడి.



**అనంతగిరి మండలం. మార్చి 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి గ్రామ పంచాయతీ పరిధి. అనంతగిరి గ్రామంలో నుండి పాతకోట గ్రామం వరకు పక్కా రహదారి నిర్మాణం చేపట్టేందుకు లక్షలాది రూపాయలు మంజూరు అయిన నేటికీ పనులు పూర్తి కాకపోవడం పై పాడేరు ఐ.టీ.డీ.ఏ కార్యాలయంలో జరుగు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడంజరుగుతుందని బి.జె.పి నాయకుడు సింహాద్రి వెల్లడించారు.

# 18వ తేదీన ప్రతి దివ్యాంగుడు హాజరై ఫ్రీ బస్సుపాసు పొందాలి

దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి



**రాయచోటి మార్చి17 ప్రజా జ్యోతి :** దివ్యాంగులకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ప్రతి దివ్యాంగుడు హాజరై ఫ్రీ బస్సు పాసు పొందాలని వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమల్ల రంగారెడ్డి కోరాడు. మంగళవారం ఉదయం రాయచోటి లోని దివ్యాంగుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ మార్చి 18వ తేదీన అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కుటుంబాలకు ఇచ్చిన మాటప్రకారం రాష్ట్ర రవాణా శాఖ మం త్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఆర్ టి సి- డి ఎం, ఆర్ఎం ల ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఫ్రీ బస్సు పాసులు మంజూరు చేయబడతాయి. ఈ కార్యక్రమానికి దివ్యంగులందరు హాజరై ఫ్రీ బస్ పాసులను పొందాలని ఆయన తెలిపారు.ఫ్రీ బస్ పాస్ పొందుటకుగాను సదరం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని రంగారెడ్డి తెలియజేశారు. 18వ తేదీన నిర్వహించు సమావేశంలో దివ్యాంగులు ఫ్రీ బస్సు పాస్ పొందుటకు సులభంగా ఉంటుందని, ఈ విషయము తెలియని దివ్యాంగ సోదరులకు సైతం విషయము తెలియజేసి పిలుచుకొని రావలసిందిగా ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దివ్యాంగులందరూ ఖచ్చితంగా రాయచోటి బస్టాండ్ దగ్గరికి ఉదయం 11 గంటలకు అవసరమైన ప్రూఫ్స్ తీసుకొనివచ్చి బస్ పాసు పొందాలని రంగారెడ్డి తెలియజేశారు.

# ప్రజల కోసమే మేముంటాం

కౌన్సిలర్ పవన్ గౌడ్



**గుంతకల్లు మార్చి 17 (ప్రజా జ్యోతి):** ప్రజా ప్రాతినిధ్యం పూర్తయిన ప్రజాసేవలోనే ఉంటామంటూ కౌన్సిలర్ ఆర్. పవన్ గౌడ్ అన్నారు. నేటితో మున్సిపల్ కౌన్సిల్ ప్రజా ప్రతినిధుల గడువు మంగళ వారంతో ముగిసిపోవడంతో మంగళ వారం కౌన్సిల్ సభ సమావేశంలో కౌన్సిలర్లు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ నేటితో కౌన్సిల్ ప్రజా ప్రాతిని ధ్యం పూర్తయినప్పటికీ ప్రజా సమస్యల లో ఎప్పుడూ ముందుంటామని, అధికారం లో ఉన్నప్పుడు ఎటువంటి సహకారం అందించారు అదే తరహాలో ప్రజా సమస్యలు మేము ఎప్పుడు మీ దృష్టికి తెచ్చిన పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించకూడదని ఆయన కమిషనర్ను కోరారు. రాజకీయ కారణాల వల్ల, నిధు ల కొరత వల్ల ఆగిపోయిన ఆయా వార్డుల్లో ఉన్నటువంటి డాక్యుమెంట్లను పరిష్కరించా లని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృ ద్ధిలో ఆయా అవార్డుల సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్క రించడంలో ఒకటికి రెండు మార్లు అధికారుల వద్ద ప్రస్తా వించి సమస్య పరిష్కార అయ్యేంతవరకు ఆయా అవార్డు కౌన్సిలర్ నిర్విరామం గా కృషి చేస్తున్నారన్నారు. కానీ ఏవో కొన్ని కారణాలవల్ల అభివృద్ధి నిలిచిపోవడం, బిల్లుల బకాయిలు రాకపోవడం పట్టణాభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. అయినా అధికారంలో లేకపోయినప్ప టికీ కాలనీలో ఎదురవుతున్న సమస్యలపై తమ దృష్టికి తీసు కు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులకు సవినయంగా తెలియజేశారు. మరికొందరు కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ వార్డుల్లో సమస్యలు పరిష్కా రం కాకపోవడం వల్ల అధికారు లను కొంచెం ఇబ్బందికరంగా మాట్లాడి ఉంటే క్షమించాలని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ భవాని చేతుల మీదుగా వార్డు కౌన్సిల ర్లకు శాలవాలు కప్పి జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కౌన్సిలర్లు, కార్యాలయం అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.'

# శ్రీవల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ధర్శించుకున్న కాటసాని జయమ్మ



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 17 :** పాణ్యం నియోజకవర్గంలోని పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ వల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ గారుకాటసాని జయమ్మ గారిని ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేసిన ఆలయ పూజారులు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు

# ముక్తి రామలింగేశ్వర, హనుమత్ లింగేశ్వరాలయాల్లో వైభవంగా మాస శివరాత్రి వేడుకలు



**మార్చి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని ప్రధాన శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముక్తి రామలింగేశ్వర స్వామి సన్నిధిలో భక్తి పారవశ్యం ?స్థానిక ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మారుమోగింది. స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక రుద్రాభిషేక కార్యక్రమాలు కనులపండువగా సాగగా, భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ?మరోవైపు, హనుమత్ లింగేశ్వర స్వామి ఆలయంలో కూడా మాస శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకాలు జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీధర్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ?రుద్రాభిషేక విశిష్టత.. శాంతి ఫలాలుమాస శివరాత్రి నాడు రుద్రాభిషేకం చేయించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆలయ అర్చకులు, భక్తులు ఈ విధంగా కొనియాడారు.. ?దోష నివారణ.. రుద్రాభిషేకం ద్వారా శని గ్రహ ప్రభావం, నవగ్రహ దోషాలు తొలగిపోతాయి. ?కుజ దోషం.. జాతకంలోని కుజ దోషాల వల్ల కలిగే ఇబ్బందులు తొలగి శుభం కలుగుతుంది. ?లోక కళ్యాణం, ఆగమశాస్త్రం ప్రకారం శివునికి అభిషేకాలు నిర్వహించడం వల్ల పట్టణంలో ఎటువంటి అనర్థాలు జరగకుండా, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉంటారని భక్తులు తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ పవిత్ర పర్వదినాన స్వామివారి కృపకు పాత్రులవ్వడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కుక్క కరిచినప్పుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం ఎలా?

వైద్య నిలయం సలహాలు

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 17 :**కుక్క కరిచినప్పుడు చాలామంది కంగారుపడి నేరుగా ఆసుపత్రికి పరుగెత్తుతారు. కానీ, ఆసుపత్రికి వెళ్లే ముందు మీరు చేసే మొదటి 15 నిమిషాల చికిత్స రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి మిమ్మల్ని కాపాడుతుంది.

**వెంటనే చేయాల్సిన అత్యవసర పనులు:**

**1.- ధారగా వచ్చే నీటితో కడగాలి:** కుక్క కరిచిన చోట ట్యాప్ కింద కనీసం 15 నిమిషాల పాటు ప్రవాహ నీటిలో ఉంచి కడగాలి.

**2.- సబ్బుతో శుభ్రం చేయాలి :**ఇంట్లో ఉండే బట్టల సబ్బు లేదా ఏదైనా యాంటీ సెప్టిక్ సబ్బుతో గాయాన్ని బాగా రుద్ది కడగాలి. సబ్బులోని క్షారగుణం రేబిస్ వైరస్‌ను చాలా వరకు నిర్వీర్యం చేస్తుంది.

**3.- కట్టు కట్టవద్దు:** గాయంపై ఎలాంటి బ్యాండేజ్ కట్టకూడదు. గాలి తగిలేలా ఉంచాలి. పసుపు, కారం, నూనె వంటివి అస్సలు రాయకూడదు

**టీకాలు (Vaccines) - పూర్తి వివరాలు:**రేబిస్ వ్యాధి రాకుండా ఉండాలంటే డాక్టర్ పర్యవేక్షణలో ఈ క్రింది టీకాలు తీసుకోవాలి:

యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ARV): ఇది భుజంపై ఇచ్చే



ఇంజెక్షన్. దీనిని 0, 3, 7, 28వ రోజులలో (షెడ్యూల్ ప్రకారం) తప్పనిసరిగా తీసుకోవాలి.

ఇమ్యునోగ్లోబులిన్ (RIG): గాయం లోతుగా ఉంటే, వైరస్ నేరుగా రక్తంలోకి వెళ్లకుండా గాయం చుట్టూ ఈ ప్రత్యేక ఇంజెక్షన్ వేస్తారు

**ఎక్కడ లభిస్తాయి? :**రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు మరియు బోధనా ఆసుపత్రులలో (ఉదా: హైదరాబాద్‌లో ఫీవర్ హాస్పిటల్, గాంధీ, ఉస్మానియా మరియు అన్ని జిల్లాల మెయిన్ హాస్పిటల్స్,విజయవాడ: పాత ప్రభుత్వ ఆసుపత్రి.,తిరుపతి: రుయా ఆసుపత్రి.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఇప్పుడు టీకాలు అందుబాటులో ఉంచుతున్నారు.విశాఖలో ఈ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి.

**ముఖ్య గమనిక:** పెంపుడు కుక్క అయినా, వీధి కుక్క అయినా కరిచినప్పుడు అశ్రద్ధ చేయకండి.చిన్న గీత పడినా సరే డాక్టర్‌ను సంప్రదించి టీకా తీసుకోవడం ఉత్తమం.రేబిస్ సోకిన తర్వాత చికిత్స లేదు, కానీ ముందస్తు టీకాతో దీనిని 100% నివారించవచ్చు.

**మరిన్ని ఆరోగ్య సలహాల కోసం సంప్రదించండి:** నవీన్ నడిమింటి వైద్య నిలయం ఫోన్: 9703706660

మీ ఆరోగ్యం - మా బాధ్యత రేబిస్ అనేది సోకిన తర్వాత మరణం ఖాయమైన వ్యాధి, కానీ టీకా ద్వారా 100% నివారించగల వ్యాధి.

**కుక్కను గమనించండి :** మిమ్మల్ని కరిచిన కుక్క 10 రోజుల్లో చనిపోతే, వెంటనే డాక్టర్‌కు ఆ విషయం చెప్పాలి.

**అశ్రద్ధ వద్దు:** పెంపుడు కుక్క కరిచినా, చిన్న గీత పడినా సరే టీకా తీసుకోవడం సురక్షితం.

**పూర్తి కోర్సు:** మొదటి టీకా వేయించుకుని వదిలేయకూడదు. డాక్టర్ చెప్పిన షెడ్యూల్ ప్రకారం అన్ని డోసులు పూర్తి చేయాలి.

# క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

: మువ్వా శ్రీను

మేడువాయిలో అట్టహాసంగా భద్రాద్రి యువ టి-10 మెగా క్రికెట్

విజయవంతంగా సాగుతున్న మెగా ఆక్షన్ టోర్నమెంట్

**ఎటపాక, మార్చి 17 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి యువ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి యువ టి-10 మెగా ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. మంగళవారం పోలవరం జిల్లా ఎటపాక మండలం మేడువాయి గ్రామంలోని డా. పాల్--రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానంలో జరిగిన రెండవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో గోదావరి--11 జట్టు విజేతగా నిలిచింది. చిన్ని--11 మరియు గోదావరి--11 జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠ రేపింది. ఇరు జట్లు గెలుపు కోసం తీవ్రంగా పోటీ పడగా, కీలక సమయంలో మెరుగైన ప్రదర్శన కనబరిచిన గోదావరి--11 జట్టు విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించిన నితిన్ (8 బంతుల్లో 15 పరుగులు, 2 వికెట్లు) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన





పోలవరం జిల్లా సీనియర్ టీడీపీ నాయకులు మువ్వా శ్రీను, ఎటపాక సర్పంచ్ వెంకటేష్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీను మాట్లాడుతూ, గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుంజా సంతోష్, పందా అమృతరావు (అంబు), తాళ్ళ నాగరాజు, తాళ్ళ రమేష్, శీలం నాగరాజు, నాగార్జున, గోపి, సుమన్, భార్గవ్, శ్యామ్, మున్నాభాయ్, ప్రశాంత్, శాంత కుమార్, రవి, చింటు తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై క్రికెట్ మ్యాచ్ ని వీక్షించారు.

# వెలిగల్లు ఘనత వైఎస్సార్‌దే

మేమే చేశాం అంటున్న టి డి పి మాటలపై ప్రజలు నవ్వుకుంటున్నారు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రామాపురం మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు

రాయచోటి అభివృద్ధికి చిరునామా మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి

**రామాపురం మార్చి 17 ప్రజా జ్యోతి :** వెలిగల్లు ప్రాజెక్ట్ సాధనలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దూరదృష్టి, మాజీ ఎమ్మెల్యేలు మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ల అహర్నిశ కృషే కీలకమని రామాపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఘాటుగా స్పష్టం చేశారు. మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారమని, రాజకీయ దుష్ప్రచారమని వారు తీవ్రంగా ఖండించారు.ఎడారిగా పేరుగాంచిన రాయచోటిని త్రాగునీరు, సాగునీటి వనరులతో సస్యశ్యామలంగా మార్చిన ఘనత వైఎస్సార్‌కే చెందుతుందని, ఆ దిశగా మాజీ సీఎం వైఎస్ జగన్ పాలనలో అభివృద్ధి మరింత వేగం పుంజుకుందని పేర్కొన్నారు. చెరువుల పునరుద్ధరణ, కాలువల విస్తరణ, గ్రామాల వారీగా నీటి పంపిణీ---ఈ సమగ్ర దృష్టితో రైతాంగానికి నీరు అందించినది వైఎస్సార్ పాలననే అని గుర్తు చేశారు. మేమే ప్రాజెక్టులు తెచ్చాం అంటూ టిడిపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లో ఎలాంటి విశ్వాసం కలిగించడం లేదన్నారు. ఒక్క కొత్త కాలువ గానీ, కొత్త ప్రాజెక్టు గానీ చేపట్టని వారు ఇప్పుడు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు.ప్రజల మధ్య నిత్యం ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ప్రజానాయకుడు శ్రీకాంత్ రెడ్డి అని కొనియాడుతూ, ఆయన చేసిన సేవల వల్లే ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని వేలాది ఇళ్లను అందించిందని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కొత్తగా ఒక్క ఇల్లు గానీ, కొత్త పెన్షన్ గానీ మంజూరు కాలేదని ఆరోపించారు.రాయచోటి పట్టణంలో కనిపిస్తున్న ప్రతి అభివృద్ధి పనిలోనూ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకత్వం వైఎస్సార్‌సీపీదేనని వారు దృఢంగా వెల్లడించారు.2022 ఏప్రిల్ లో అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటిని జిల్లా కేంద్రం చేసారన్నారు. జిల్లా కేంద్రం కావడంతో శ్రీకాంత్ రెడ్డి కృషి, పట్టుదలతో రాయచోటి పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందిందన్నారు.రాయచోటి పట్టణం బాగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం జిల్లా కేంద్రాన్ని మదనపల్లె కు తరలించి రాయచోటి ప్రజల ఆశలను వమ్ముచేసారన్నారు. రాయచోటి కి వచ్చిన హోమియో కళాశాల కూడా ప్రొద్దుటూరు కు తరలివెళ్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గండికోట- కాలేటి వాగు ప్రాజెక్ట్ పనులు ప్రారంబించింది..జలజీవన్ మిషన్ క్రింద నిధుల మంజూరుకు జి ఓ విడులలైంది జగన్ హయాంలోనే హంద్రీ నీవా లిఫ్ట్ గాలేరు నగరి గ్రావిటీ తో వస్తుందని , రాయలసీమ లిఫ్ట్ ద్వారా బనకచర్ల క్రాస్ దగ్గర పంప్ చేసి ఆ నీళ్లు వదిలితే గండికోటకు వచ్చి , గండికోట- కాలేటి వాగు ప్రాజెక్ట్ ద్వారా రాయచోటి ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేసుకోవాలన్న ఉదేశ్యంతో రూ 5 వేల కోట్ల నిధులకు పరిపాలనా



అనుమతులు తెచ్చి పనులు ను గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలోనే మొదలు పెట్టారన్నారు, ఆ పనులను కూటమి ప్రభుత్వం ఎందుకు వదిలేసిందని వారు ప్రశ్నించారు .జల జీవన్ మిషన్ క్రింద 2023 లో డీ పి ఆర్ లు అప్రూవల్స్ చేయించి, కరవు ప్రాంతాలైన 4 నియోజక వర్గాలతో పాటు రాయచోటి నియోజక వర్గంలోని 950 పల్లెలకు త్రాగునీరు అందించేందుకు రూ 6 వేల కోట్ల నిధుల మంజూరుకు జిఓ ను ఇచ్చింది గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వమేనని వారు గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ మాజీ ఎంపీపీ గదికోట జనార్ధన్ రెడ్డి వైస్ ఎంపీపీ రవిశంకర్ రెడ్డి బాబు సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆంజనేయులు రామాంజులు మాజీ సింగల్ వెంట్ అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణ రెడ్డి ఎంపీటీసీలు ద్వారకనాథరెడ్డి వైయస్సార్ సిపి నాయకులు సూరం వెంకటసుబ్బారెడ్డి కనపర్తి చెన్నారెడ్డి మల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి నర్సుపల్లి నాగేందర్ రెడ్డి ముమ్మసాని మహేశ్వర్ రెడ్డి వాసు దేవ రెడ్డి మాజీ ఎంపీటీసీ శివశంకర్ భూషణ్ రెడ్డి ఆంజనేయులు నాగరాజు రాజగోపాల్ పాల్గొన్నారు.

# వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు కాల్వలు ద్వారా సాగునీరు ఇవ్వాలి

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్

**గాలివీడు మార్చి 17 ప్రజా జ్యోతి :** వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ కోరారు మంగళవారం గాలివీడు మండలం దిగువ గొట్టి వీడు గ్రామంలో సాగునీటి పై రైతులతో చర్చించారు ఈ సందర్భంగా. సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరం గొర్లమదీడు దిగువగొట్టి వీడు ఎగువగొట్టివీడు గోరన్ చెరువు గ్రామాల్లో ఉన్న ప్రతి గుంటకు ప్రతి చెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వలు ద్వారా సాగునీటిని నింపి గ్రామాలల్లో ఉన్న ప్రతి రైతును ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రతి రైతు కూడా వెయ్యి నుంచి 13 వందల అడుగుల లోతు వరకు బోరు బావులు వేసినా కూడా నీరు పడడం లేదని ఆయన అన్నారు ప్రతి రైతు



లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు బావులు వేసుకున్న నీరు పడక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యల కు గురవుతున్నారని ఆయన తెలియజేశారు ఈ ప్రాంత గ్రామాల్లో ఉన్న ప్రతి బాగుపడాలంటే ప్రతి రైతు సంతోషంగా ఉండాలంటే సాగునీరు మాత్రమే మార్గం అన్నారు అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా ఈ ప్రాంత రైతుల పరిస్థితి ఉందన్నారు పక్కనే ఉన్న వెలుగుల ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు అందియక పోవడం చాలా బాధాకరం అన్నారు కాబట్టి ఈ ఐదు గ్రామాల్లో ఉన్న ప్రతి చెరువు కు ప్రతికుంటకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వవల ద్వారా సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ముఖ్యంగా మాధవరం గొర్లమదీడు దిగువ గొట్టి వీడు ఎకవగొట్టి వీడు గోరన్ చెర్వు గ్రామాల రైతులు అందరు సాగునీరు వచ్చే వరకు. పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సీపీఐ(ఎంఎల్ )లిబరేషన్ పార్టీ చేపట్టిన సాగునీరు కోసం పోరాటానికి స్వచ్ఛందంగా కదిలి రావాలని ఆయా గ్రామాల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు రేపటి నుంచి ఈ ఐదు గ్రామాలలో సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి పల్లెలో ప్రతి ఇంటిని కలుస్తాం అని ఆయన అన్నారు రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా సాగునీరు కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు రావాలని పేరుపేరునా ఆయన రైతులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు ఎం పెద్దన్న మాధవరం గ్రామ కార్యదర్శి మల్లికార్జున నాయుడు చలపతి నీలావతి రాగవ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల గురించి ఎల్లప్పుడూ ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఘనంగా సత్కరించిన గాజుల ఖాదర్ బాషా

ఇస్తారు విందుకు వచ్చిన ప్రతి ముస్లిం నోటి మాట చంద్రబాబు నాయుడు గారు మా గుండెల్లో ఉన్నారని నారా హమారా చంద్రబాబు హమారా

గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

**రాయచోటి మార్చి 17 ప్రజా జ్యోతి :** ముస్లింల అభివృద్ధి సంక్షేమం గురించి అనునిత్యం ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఒక్కరే అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...** పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాసం దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇఫ్తార్ విందు విజయవాడలో ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమానికి 6000 మంది పైచిలుకు హాజరయ్యారని తెలిపారు రాష్ట్రంలో ఇమామ్లు మౌజన్ లు వారికి ఎటువంటి ఆదాయం ఉండదని దేవాలయాల్లో పూజారులకు ఎలా వేతనాలు అందిస్తున్నారు అలాగే మసీదుల్లో ప్రార్థనలు జరిపే ఇమామ్ హౌజనులకు వేతనాలు ఇవ్వాలని మొట్టమొదటిసారిగా ఇచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు ఇమామ్ కు 10000 రూపాయలు మౌజన్ 5000 రూపాయలు 1.8 కోట్లు అందించారని బకాయిలుగా ఉన్న 45 కోట్లు కూడా ఈ ఆరు నెలలకు గాని విడుదల చేశారని చెప్పారు అర్హులైన ఇమామ్లను ఖాజీలుగా నియమించనున్నారని వివాహ లైసెన్స్ గడువును మూడేళ్ల నుంచి పదేళ్లకు పెంచేందుకు కూడా చంద్రబాబు నాయుడు గారి హామీ ఇచ్చారని తెలిపారు ఈ ఏడాది విజయవాడ ఎంబర్ కేషన్ నుండి 347 మందికి హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు పూర్తి జరిగాయని తెలిపారు గత వైసిపి ప్రభుత్వంలో 47 జీవో ద్వారా



వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారని చంద్రబాబు నాయుడు గారు ముస్లింల ఆస్తులు కాపాడాలని ఆ ఆస్తులు అల్లా ఆస్తులు అని ఆ జీవోను రద్దుచేసి ఇప్పటికే 1500 వక్ఫ్ ఆస్తులను సర్వే చేసి వాటిని కాపాడి వాటి ఫలాలను పూర్తిగా ముస్లింల సంక్షేమానికి ఉపయోగిస్తామని చంద్రబాబునాయుడు గారు తెలిపారని చెప్పారు ఈసారి మైనారిటీల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం 6090 కోట్లకు పెంచిందని గత ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం ఒక లక్ష ఇస్తే తమ ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు ఉర్దూను రెండవ అధికారిక భాషగా ప్రకటించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం లోనే అని తెలిపారు కడప మరియు విజయవాడ హజ్ హౌస్ లను త్వరలో పూర్తి చేసి అందులో అందుబాటులోకి తెస్తామని తెలిపారు విందుకు వచ్చిన ముస్లిం సహోదరులు అందరూ చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ మా గుండెల్లో ఉంటారని నారా హమారా చంద్రబాబు హమారా అని తెలిపారు.అనంతరం మాజీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అమీర్ బాబు చంద్రబాబు నాయుడు గారికి జ్ఞాపికను అందజేశారు గాజుల ఖాదర్బాషా చంద్రబాబు నాయుడు గారికి షాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు..!!

జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా.

**మార్చి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడపజిల్లా స్టాఫ్‌రిపోర్టర్ :** గ్యాస్ సరఫరాపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులు నమ్మవద్దని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని, జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు సంభందిత అధికారులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి డా. నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలోని 58 గ్యాస్ ఏజెన్సీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అలాగే సంభందిత డివిజనల్ అధికారులను పర్యవేక్షణాధికారులుగా నియమించమన్నారు. జిల్లా మరియు డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా యల్.పి.జి. నిల్వలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపడుతామని తెలిపారు. జిల్లాలో గృహ అవసరాల వినియోగ గ్యాస్ కొరత ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన



అవసరం లేదన్నారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో వెంటవెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం 25/45 రోజులు (పట్టణ/గ్రామీణ వినియోగదారులు) గడువులో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. గృహ అవసరాలు, సంక్షేమ వసతి గృహాలు మరియు ఇతర అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో నిలుపుదల ఉండదని స్పష్టం చేశారు. అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల ను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయడం చేయరాదన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా పాలన యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను (14.21 కేజీ ) వాణిజ్యఅవసరాల కోసం తరలించిన/ వినియోగించిన అట్టి వారిపై నిత్యావసరాల చట్టం 1955, ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**సంప్రదించవలసిన అధికారులు:**

జిల్లా స్థాయి కలెక్టర్ కంట్రోల్ రూమ్ -- 08562-246344

**కడప డివిజన్ :** రోహిత్, సీనియర్ అసిస్టెంట్, ఆర్‌డీవో కార్యాలయం -- 9966225191

**బద్వేల్ డివిజన్ :** ఖాజా, ఇ డి ఎమ్ , ఆర్‌డీవో కార్యాలయం -- 8978089263

**జమ్మలమడుగు డివిజన్ :** ప్రసన్నకుమార్, కంప్యూటర్ ఆపరేటర్ -- 9502836762

**పులివెందుల డివిజన్ :** సుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ -- 9963464408

**రాజంపేట డివిజన్ :** హరిత, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ -- 7288840563 ఈ సమావేశంలో డిఎస్ఓ రఘురాం, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ముగిసిన చివరి కౌన్సిల్ సమావేశం!

**మార్చి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం తొలుత 5 అంశాల అజెండా తో ప్రారంభమైంది. కాగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ మున్సిపల్ పార్క్ వద్ద వున్న ఫుడ్ కోర్టు రెన్యువల్ చేయాలని, నగరదీపికలను కొనసాగించాలని, 16వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ అంశాలను అజెండా లో ఛైర్మన్ కోరినా ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. కాగా మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, అధికారులు సమాధానమిస్తూ నగరదీపికలను కొనసాగిస్తామని, కానీ మార్చి 31వ తేదీ వరకు గడువు వున్న నేపథ్యంలో అజెండా లో చేర్చలేదని తెలిపారు. 16వ వార్డు అభివృద్ధి కార్యక్రమాలపై వైసీపీ కౌన్సిలర్లు తమ ఛైర్మన్ ను వార్డు ప్రజలు నేరుగా కోరితే ఎందుకు చేర్చలేదని ప్రశ్నించగా అధికారులు సమాధానమిస్తూ ఎస్టిమేషన్ రూపొందించని కారణంగా చేర్చలేదన్నారు. ఈ నేపథ్యంలో మరో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ ఆ అంశానికి సంబంధించి పూర్తయిన ఎస్టిమేషన్ కాపీని చూపించారు. అదేవిధంగా వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ మున్సిపల్ ఫుడ్ కోర్టు విషయమై మాట్లాడుతూ ఫుడ్ కోర్టు అంశాన్ని రెన్యువల్ చేయాలని కోరగా కమిషనర్ స్పందిస్తూ మున్సిపల్ చట్టం ప్రకారం గడువు ముగియని అంశాలపై ఏ నిర్ణయం తాను తీసుకోలేనని తెలిపారు. దాదాపు 100 రోజుల పాటు ఇంకా క్యాంటీన్ కు గడువు వుందని, ఇప్పుడు రెన్యువల్ విషయం ప్రస్తావించాల్సిన అవసరం లేదన్నారు. గడువు





పూర్తయ్యే సమయానికి నిబంధనల ప్రకారం నిర్ణయిస్తామన్నారు. కాగా సంతృప్తి చెందని వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ ఆ ఫుడ్ కోర్టు నిర్వాహకులు అక్కడ పలు రకాల నిర్మాణాలు చేశారని, అక్కడ పని చేసే వారి జీవనం కూడా ఆలోచించాలని సూచించారు. ఈ నేపథ్యంలో మరో కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ పట్టణంలో సిఎంఆర్ షాపింగ్ మాల్ కు సంబంధించిన హోర్డింగ్ లు ఏర్పాటు చేశారని, వాటికి ఎన్ని రోజుల క్రితం అనుమతించారో, వారు రెన్యువల్ చేసుకున్నారో లేదో తెలపాలన్నారు. ఒక వేళ రెన్యువల్ లేకుండా కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ ఫుడ్ కోర్టు విషయంలో కూడా రెన్యువల్ చేయాలని తెలిపారు. మరో వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ డివైడర్లలో వున్న లాలీపాప్ హోర్డింగ్ ల రెన్యువల్ ను ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ హోర్డింగ్ లు టౌన్ ప్లానింగ్ అధికారులకు సంబంధించిన విషయమని, సంబంధిత అధికారులు కలెక్టర్ శిక్షణా సదస్సుకు హాజరయ్యారని, వారు రాగానే వాటి గురించి తెలియపరుస్తానని వివరించారు. అదేవిధంగా కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ పార్క్ లో వున్న ఈ ఫుడ్ కోర్టులో గుడ్డు కుష్కా ఎలా విక్రయిస్తారని ప్రశ్నించారు. కాగా వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ మాట్లాడుతూ గాంధీ పార్క్, ఫుడ్ కోర్టు వేర్వేరు ప్రాంతాలని, గాంధీ రోడ్డు లో మద్యం, మాంసం దుకాణాలు వున్నాయన్నారు. గాంధీ అహింసా మార్గాన్ని సూచించారని గుర్తు చేశారు. ఫుడ్ కోర్టు లో చికెన్ వండకూడదని తెలిపాక తాము చేయడం లేదన్నారు. కాగా ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు మాట్లాడుతూ ఫుడ్ కోర్టు అంశాన్ని టేబుల్ అజెండా లో చేర్చితే ఆమోదిస్తామని, దీని కోసం సభను అరగంట పాటు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన తర్వాత ఛైర్మన్ అజెండా లోని 5 అంశాలు ఆమోదించడంతో పాటు తాము పేర్కొన్న మరో 3 అంశాలు కూడా మినిట్స్ లో పొందుపరిచి ఆమోదిస్తున్నామని వివరించారు. కాగా కమిషనర్ స్పందిస్తూ అజెండా లో అంశాలు ఛైర్మన్, కౌన్సిల్ ఆమోదించవచ్చని, లేని అంశాలు ఆమోదం కాదని, అవి మున్సిపల్ చట్టానికి వ్యతిరేకమని తెలిపారు. దీంతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, వైసీపీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు సభ నుండి వెళ్లి పోయారు.

# హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన తహసిల్దార్

**శిరివెళ్ళ మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల కేంద్రంలోని హెచ్. పి. గ్యాస్ ఏజెన్సీ ని తహసిల్దార్ ఐ.విజయశ్రీ మంగళవారం తనిఖీ చేశారు. వంట గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని ప్రజలు ఎటువంటి ఆపోహలను నమ్మవద్దని తెలియజేశారు. స్థానిక ఏజెన్సీలో స్టాకు వివరాలు వంట గ్యాస్ వినియోగదారుల బుకింగ్ వివరాలు డోర్ టు డోర్ డెలివరీ చేసిన వివరాలను తహసిల్దార్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గ్యాస్ సిలిండర్ల వినియోగదారులు అపోహలను నమ్ముతూ ముందస్తుగానే బుకింగ్ చేసుకుంటూ ఆందోళన చెందుతున్నారని హెచ్. పి. గ్యాస్ ఏజెన్సీ డీలర్



కృష్ణమూర్తి తాసిల్దార్ కు వివరించారు. సాధ్యమైనంత వరకు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ శిరివెళ్ల నుండి వినియోగదారులకు సకాలంలో అందిస్తామని ఇటీవల బుకింగ్ చేసుకునే వారి సంఖ్య అమాంతం పెరిగిందని కృష్ణమూర్తి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లు సంక్షేమ వసతి గృహాలు తదితర సంస్థలకు వంట గ్యాస్ కొరత లేకుండా అవసరమైన గ్యాస్ సిలిండర్లను అందించాలని తాసిల్దార్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ ను ఆదేశించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి.రాఘవేంద్ర కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్‌పై అఘాయిత్యం కేసు నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష



**బాపట్ల మార్చి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్య కేసులో నిందితుడు బిట్ల, పిట్ల సూరిబాబు (45)కు ఒంగోలు పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె. శైలజ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు తెలిపారు.2025లో వేటపాలెం మండలం జంగిలి కోటేశ్వరరావు కాలనీలో మూడో తరగతి చదువుతున్న 7 ఏళ్ల బాలికపై ఈ ఘటన చోటుచేసుకోగా, బాలిక తల్లి చెలంచెర్ల మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీరాల రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎ. చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్ పర్యవేక్షణలో దర్యాప్తు వేగవంతంగా చేపట్టి బాధితురాలు, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, నేరస్థలంలో భౌతిక ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. అనంతరం సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు కోర్టులో వాదనలు వినిపించి నిందితుడిపై నేరాన్ని రుజువు చేశారు.విచారణలో సాక్ష్యాలు బలంగా ఉండటంతో కోర్టు శిక్ష విధించడంతో పాటు బాధిత బాలికకు రూ.75,000 పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసును సమర్థంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన చీరాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. శేషగిరిరావు, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎ. చంద్రశేఖర్, కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# గోకవరం జామియా మసీదులో ఎంపీపీ ఇఫ్తార్ విందు...





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 17::**ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఉపవాసం ఉన్న సోదరులకు ఎంపీపీ ఇఫ్తార్ విందు అందజేశారు హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

గోకవరం, ఉదయ అక్షరం మార్చ్: 18 జామియా మసీదులో పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేపట్టిన వందమంది ముస్లిం సోదరులకు వైసిపి పార్టీ సీనియర్ నాయకులు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, ఇఫ్తార్ విందు గా బిర్యాని ప్యాకెట్లను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రంజాన్ పండుగ లో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు మా వైసీపీ పార్టీ తరఫున ఇఫ్తార్ విందు ఇవ్వడం మాకు ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. మంగళవారం సాయంత్రం జామియా మసీదులో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ను ఇచ్చారు. 30 రోజులు జామియా మసీదులో కటిక ఉపవాస దీక్షలు చేస్తున్నవారికి కులమతాలు అనే తేడా లేకుండా ముస్లిం సోదరులతో పాటు మేము కూడా ఇఫ్తార్ విందులో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీపార్టీ నాయకులు దాసరి చినబాబు, సుంకర రమణ, నరాల శెట్టి నరసయ్య, నాని, చిన్న, బుజ్జి, జామియా మసీద్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు,

# వైసిపి మండల కన్వీనర్ పిల్లి నాగన్నకు పితృవియోగం

వృద్ధాప్యంతో పిల్లి సంపతరావు మంగళవారం మృతి

చిన్నతనం నుంచి వ్యవసాయమే అభిలాష

మృతుడు సంపతరావు పెద్ద కుమారుడు పిల్లి నాగన్న

సంపతరావుకు నలుగురు సంతానం

సంపత్ రావు మృతి పట్ల పలువురు సంతాపం





**పోదూరు,( ప్రజా జ్యోతి ), మార్చి-17 :** పోదూరు మండలం గుమ్మలూరు మాజీ ఎంపీటీసీ సభ్యుడు, వైసిపి పోదూరు మండల కన్వీనర్, పశు గణనాభివృద్ధి శాఖ జిల్లా మాజీ డైరెక్టర్ పిల్లి నాగన్నకు పితృవియోగం జరిగింది. పిల్లి నాగన్న తండ్రి పిల్లి సంపతరావు (79), మంగళవారం వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య పిల్లి రత్నమ్మ, పెద్ద కుమారుడు పిల్లి నాగన్న తో పాటు ముగ్గురు కుమార్తెలు మొత్తం నలుగురు సంతానం. సంపతరావుకు ఆరుగురు మనవరాళ్ళు నలుగురు మనవళ్ళు ఉన్నారు. ఆయన ఉత్తమ రైతుగా బాల్యం నుండి వ్యవసాయం పట్ల అభిలాష కలిగి మంచి రైతుగా పేరు తెచ్చుకున్నారు. వైసీపీ మండల కన్వీనర్ పిల్లి నాగన్న పితృవియోగంపై పలువురు విభ్రాంతి చెంది ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, జడ్పిటిసి సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ ఎస్. సుమంగళి, పలువురు వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తమ ప్రగాఢ సానుభూతిని ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

# ఐదేళ్ల కౌన్సిల్‌కు వీడ్కోలు...!

వార్డు ప్రజలకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు -ఇర్ఫాన్ భాష



**మార్చి 17 డాక్టర్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ ఐదేళ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో జరిగిన సమావేశంలో 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష భావోద్వేగంగా స్పందించారు. తనకు ఈ అవకాశం కలిపించిన తమ 13 వ వార్డు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలియచేశారు. గత ఐదేళ్లలో తనతో కలిసి పనిచేసిన తోటి కౌన్సిలర్లు, మున్సిపల్ శానిటరీ సిబ్బంది, మీడియా మిత్రులకు, అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిల్ సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన తీర్మాణాలకు పార్టీలకు అతీతంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు ఈ అవకాశం కల్పించిన వైఎస్ఆర్సిపి నాయకత్వానికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ప్రజాసేవ చేస్తూ, ప్రొద్దుటూరు అభివృద్ధి విషయంలో రాజిపడకుండా, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఇర్ఫాన్ భాష తెలిపారు.

## గాదెలపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం.

జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గల్లా రాము..



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 17::**గాదెలపాలెం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి,ఎ.పి.ఆర్. స్కూల్ చైర్మన్ గల్లా రాము పరిశీలించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.మా గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పథంలో నడిపించడం కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు.గోకవరం మండలానికి శివారు పంచాయతీ అయిన గాదెలపాలెం గ్రామపంచాయతీకి మునుపెన్నడూ లేని విధంగా నిధులు కేటాయించి, గ్రామాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లు కాకముందే గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నెహ్రూ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే నెహ్రూ అని మన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మరొకసారి నిరూపించుకోవడం జరిగిందన్నారు .అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గల్లా రాము పరిశీలి ంచారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్



**ఆళ్లగడ్డ మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్** : రుద్రవరం మండలం చిలకలూరి గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు, గ్రామ టీడీపీ నాయకుడు ముస్లిం సోదరుడు ముల్ల రజాక్ ఇస్తున్న ఇఫ్తార్ విందులో ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నా యకుడు భార్గవ్ రామ్ పాల్గొనడం జరిగింది.

## అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల జమ

వెంకన్నగూడెం రైతుల ఖాతాల్లో నగదు

సీఎం చంద్రబాబుకు రైతుల కృతజ్ఞతలు



**కూనవరం, మార్చి 17 (ప్ర జాజ్యోతి):**పోలవరం జిల్లా కూనవరం మండలం వెం కన్నగూడెం గ్రామానికి చె ందిన రైతుల ఖాతాల్లో 'రైత న్న మీ సేవ -- అన్నదాత సుఖీభవ' పథకం మూడో విడత నిధులు జమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులైన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ అధికారి (ఏవో అగ్రికల్చర్) మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను రాజులుగా చూడాలనే లక్ష్యంతో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు.మూడో విడతలో జమ అయిన నిధులు పంట పెట్టుబడులకు, ముఖ్యంగా ఎరువులు, యూరియా వంటి అవసరాలకు ఎంతో ఉపయుక్తంగా మారాయని రైతులు తెలిపారు. తమ ఖాతాల్లో నిధులు జమ కావడంతో సకాలంలో పంట పనులు చేపట్టేందుకు సౌలభ్యం కలిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకన్నగూడెం రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, ఎచ్చు రవి, బోడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం లో విద్యార్థుల గురువులకు ఆధ్యాత్మిక బహుమతి.

గురువులకు గౌరవంగా భాగవత గ్రంథాల అందజేత.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 17::**సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో విథన్ స్కూలు ఉపాధ్యాయులకు భాగవత గ్రంథాల పంపిణీ, గోకవరం సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక విదన్ స్కూల్ ఉపాధ్యాయులకు భాగవత గ్రంథాలు అందించారు.ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్ ట్రస్టి తోట సాయిబాబు మాట్లాడుతూ ఎదుటి మనిషి కష్టాన్ని చూసి స్పందించడం,ఎదుటివారికి ఉపకారం చేయడం,మనవలే మన తోటి వారు ఆనందంగా ఉండాలి అని కోరుకోవడమే నిజమైన మానవత్వమని అటువంటి మానవత్వాన్ని పెంపొందించేదే హిందూ తత్వం అని అన్నారు. హిందూ మత అస్తిత్వంలో లోకశాంతి తప్ప పరమత ద్వేషం మచ్చుకు కూడా ఉండదన్నారు. హిందూ మతం అనే జ్యోతి యొక్క కాంతి శాంతి మార్గాన్ని చూపిస్తుందన్నారు.

# రైతులను నట్టేట ముంచుతోన్న 'దాల్మియా'

### నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ప్రసాద్.

**మైలవరం. మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్(మైలవరం)**

మండలంలోని చిన్న కోమెర్ల గ్రామం వద్ద ఉన్న దాల్మియా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం భూములు ఇచ్చిన రైతులను నట్టేట ముంచుతొందనీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ రైతుల సమస్యలను దాల్మియా సిమెంట్ యాజమాన్యం పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తోందని సమస్యల ను పరిష్కరించిన తర్వాతే రెండో ప్లాంట్ కు అనుమతి మంజూరు చేయాలని కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు. మండలంలోని చిన్న కొమెర్ల వద్ద నిర్మించిన దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల భూములు కోల్పోయిన రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదని చుట్టుపక్కల గ్రామాలైన దుగ్గనపల్లి, నవాబ్ పేట, చిన్న కొమెర్ల, తలమంచి పట్నం, పెద్ద కొమెర్ల తదితర గ్రామాల వారు నిత్యం మోతాదుకు మించిన బ్లాస్టింగ్ వల్ల దుగ్గనపల్లె, నవాబుపేట గ్రామాల్లోని ప్రజల ఇల్లు నెర్రెలు చీలి నివాసయోగ్యం కాకుండా పోయయని ఆవేదన వ్యక్తం చేశారు .తక్షణం ఇంటి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని



దాల్మియా యాజమాన్యం ను డిమాండ్ చేశారు. దుగ్గనపల్లి గ్రామాన్ని పూర్తిగా తరలించి పున రావాస కాలనీ ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యాక్టరీ మైనింగ్ దగ్గరగా ఉండి పూర్తిగా దుమ్ము ధూళితో పంట దిగుబడి తగ్గిపోవడం, పంట నాణ్యతగా లేకపోవడంతో రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి కూడా వీల్లేకుండా పోయిందని మండిపడ్డారు . దుగ్గనపల్లి గ్రామ రైతు మోషే తన మిర్చి పంటను గుంటూరు మార్కెట్ యార్డ్ కు తరలించి అక్కడ కొనే నాథుడు లేక అవమాన భారంతో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఆ రైతు కుటుంబానికి యాజమాన్యం నష్టపరిహారం చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. దాదాపు 35 వేలకు నీరు వారే వంకకు అడ్డుగా కాంపౌండ్ వాల్ నిర్మించడంతో వంక తన దిశను మార్చుకొని రైతుల పొలాలను వరదతో ముంచెత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని వంక సజావుగా పారెందుకు తగిన చర్యలు చేపట్టి కరకట్టలు నిర్మించాలని తద్వారా రైతాంగానికి నష్టం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు . దాల్మియా సిమెంట్ యాజమాన్యం ఉత్పత్తి ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్నప్పటికీ భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వారిని గాలికి వదిలేయడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం యాజమాన్యం రెండో ప్లాంట్ విస్తరణకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ముందుగా ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించిన తర్వాతనే రెండో ప్లాంట్ విస్తరణకు పోవాలని అలా కాని పక్షంలో సంబందించిన గ్రామాల రైతులతో ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన పైడితల్లి అమ్మవారి జాతర

- వివిధ ప్రాంతాల నుండి పోటెత్తిన భక్తజనం
- భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు
- పోలీస్ బందోబస్తు ,డ్రోన్ సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన ఎస్. ఐ సత్యన్నారాయణ
- అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకున్న రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఎమ్మెల్యే కూన రవికుమార్ ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల
- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు
- ఎంతో మహిమగల తల్లి పైడితలమ్మా
- అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి : ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్ర దంలో ఉత్తరాంధ్ర ప్రజల పాలిట కల్పవల్లి గా నిలిచియున్న శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి.గ్రామ పురోహితులు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం వద్ద లోక కల్యాణార్థం గ్రామ శ్రేయస్సు కొరకు వివిధ హోమాలను నిర్వహిం చారు..మూడవ రోజు కావడంతో అమ్మవారి మొక్కు చెల్లిం చుకునేందుకు ఆంధ్రా,ఒరిస్సా రాష్ట్రాల నుండి వేకువజాము నుండి భక్తులు అమ్మవారి దర్శనార్థం పోటెత్తారు.ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిలకిలాండింది.తమ యొక్క కోర్కెలు నెరవేర్చి,ఆయురారోగ్యాలను ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు . భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా మంచి నీరు , భోజన సదుపాయాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.అమ్మవారు సేవా కార్యక్రమంలో పొందూరు పంచాయతీ శాఖ,హెల్త్ సిబ్బంది ,పోలీస్ శాఖ, రాంబాబు యువజన సంఘం,శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి,నాగవంశ యువజన, సంఘం ,ఆటో యూనియన్ పలు స్వచ్ఛంద సంఘాలు,పొందూరు పాత్రికేయులు పాల్గొని సేవలను అందించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ క్యూ లైన్లలో భక్తులు తొక్కిసలాట జరగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. పోలీస్ సిబ్బంది ఎక్కడిక్కడే పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టారు.వీటితోపాటు డ్రోన్ సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఆడపిల్ల సేవా ట్రస్ట్ చైర్మెన్ ,మహిళా పోలీస్ లావణ్య ,సచివాలయం సిబ్బంది మజ్జిగ పంపిణీ చేశారు.అనంతరం మహోత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ,బారీ ఎత్తున బాణా సంచా వంటివి ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కూన రవికుమార్:**

అమ్మవారి యాత్రా మహోత్సవాల్లో భాగంగా రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల దంపతులు పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పురోహితుల వేద మంత్రోర్చనలతో రవికుమార్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైడితల్లి అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారు అని , ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఎల్లవేళలా ఉండాలని అన్నారు. గ్రామం సుభిక్షంగా ఉండేలా సకాలంలో వర్షాలు పడి రైతాంగం బాగుండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే రవికుమార్ తో పాటు రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, పైడితల్లి అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు అనకాపల్లి శివ కుమార్ , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ , కోరుకొండ విజయ్ కుమార్ , దండా సూరిబాబు , కోరుకొండ రాజశేఖర్ , మొగదాల రమణారావు , టి. ఎన్.ఎస్.ఎఫ్ జనరల్ సెక్రటరీ గుర్రాల సుమంత్ , మేకా కిరణ్ చందు , పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ కింజరాపు రమణ మూర్తి , నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాసరావు , అనకాపల్లి చిన్న , మొకర సత్యన్నారాయణ ,కాలేపు శ్రీనివాస రావు ( కేవీఆర్ ) ,కిలారి భాస్కర రావు ,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్,పలు మండల టిడిపి కేడర్ నాయకులు పాల్గొన్నారు. డి..పి. ఓ గోపి బాల ,డిప్యూటీ ఎంపిడిఓ లు పొందూరు సింహాచలం, దుంపల అప్పన్న ,ఈ. ఓ పొన్నాడ జగదీశ్ ,వ్యవసాయా శాఖ ఏ.ఓ శ్రీనివాస రావు , ఏ.పి.ఓ పైల శ్రీనివాస రావు పలువురు అధికారులు ,పలు పార్టీలకు చెందిన నేతలు మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఏడీ ఏ మరియు ఏవో.

ప్రతి రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే రైతన్న మీ కోసం కార్యక్రమ వారోత్సవాలు.



**మార్చి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని కె తిమ్మాపురం మరియు బడుగువారిపల్లె గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఎడిఏ కె రామమోహన్ రెడ్డి పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీ ఏ కె రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతు ఇంటి దగ్గరకే వెళ్లి రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి రైతు కుటంబానికి వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే అన్ని రకాల పథకాల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎపి యఫ్ ఆర్ రిజిస్ట్రేషన్, ఎలినినో ప్రభావం గురించి రైతులకు వివరించుట, ఉబరైజేషన్ మొదలగు విషయాల గురించి వివరించారు.తదుపరి మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ బడుగువారిపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని యస్ సి కాలనీ లో ఉన్న రైతులతో మాట్లాడి పొలం కలిగి ఉన్న ప్రతి రైతు ఎపి యఫ్ ఆర్ పోర్టల్ లో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు.పకృతి వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ పంటలు సాగు చేసుకోవాలి అన్నారు. గ్రామంలో రైతులకు పకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవమృతం తయారు చేసే విధానం గురించి డెమో రూపంలో వివరించారు.పియం డీఎస్ పద్దతులను అనుసరిస్తూ పంటలు సాగు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు రైతన్న మీ కోసం సంబంధించిన కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది కల్పన,సందీప్, పకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీదేవి,యమున, రమణయ్య,గ్రామ నాయకులుగోపాల్ రెడ్డి,సుబ్బారెడ్డి, బాజి అలాగే రైతు సోదరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు గ్రామీణ ఠాణా పోలీసుల రోడ్డు భద్రత అవగాహణ కార్యక్రమం.



**మార్చి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ నాగభూషణ్ అధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణం లోని జమ్మలమడుగు సర్కిల్ సమీపంలో వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ నాగభూషణ్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనో వేదన లాంటి దుస్థితి ఎవ్వరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు కృషి చేయాలని ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ నాగభూషణ్ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ పాలకవర్గానికి ఘన వీడ్కోలు

## ఐదేళ్లలో రూ. 33.50 కోట్లు అభివృద్ధి పనులు

### చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





**కనిగిరి మార్చి 17 ప్రజాజ్యోతి :** కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఉప చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలంలో కనిగిరి మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో సుమారు రూ.33 కోట్ల 50 లక్షల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా పారదర్శకంగా పాలన అందించామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారం, కొత్త పైపులైన్ల ఏర్పాటు, వీధి దీపాల విస్తరణ, పక్కకాలువల నిర్మాణం, సిమెంట్ రహదారులు, అంతర్గత వీధుల అభివృద్ధి, శుభ్రత కార్యక్రమాలు, చెత్త నిర్వహణ వంటి అనేక మౌలిక సదుపాయాలను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేశామని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులందరూ ఐకమత్యంతో పనిచేయడం వల్లే ఈ స్థాయి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.తమకు పాలకవర్గ సభ్యులుగా సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తూ అవసరమైన నిధులు తీసుకురావడంలో ముందుండారని పేర్కొన్నారు.అనంతరం పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈ కాలాన్ని తాము గర్వంగా గుర్తు చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు పరస్పరం అభినందించుకుని మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు.కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# రైతన్నని రాజుగా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం







### - రైతుల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### - తండ్యాం గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గంలోని పొందూరు మండలంలోని తండ్యాం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" వారోత్సవాల్లో రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులకు గిట్టుబాటు కావాలి పంచ సూత్రాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు . అనంతరం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే , పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలు, ఎరువులు,విత్తనాల అందుబాటు, సాగునీటి వినియోగం, పంటల బీమా వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కూటమి ప్రభుత్వంతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని, రైతు సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,స్థానిక సర్పంచ్ కిలారి భాస్కర రావు ,గుర్రాల సుమంత్ ,మేకా కిరణ్ చందు , ఏ.పి.ఓ పైల శ్రీనివాస్ రావు ,మండల వ్యవసాయ శాఖ ఏ.ఓ శ్రీనివాస రావు , మేదరమెట్ల సుందర రావు , ఏపీఎం లు గురుగుబెల్లి శ్యామలరావు,రామ మూర్తి , పి. ఎ.సి.ఎస్ డైరెక్టర్ కింజరాపు రమణ మూర్తి , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాసరావు,వ్యవసాయ సిబ్బంది వెంకటేష్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా వార్డ్ ప్రజలకు జీవితాంతం రుణ పడి ఉంటా



### - 13 వార్డ్ కౌన్సిలర్ హసన్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (ప్రజా జ్యోతి) :** మా వార్డ్ ప్రజలకు జీవితాంతం రుణ పడి ఉంటానని 13 వార్డ్ కౌన్సిలర్ హసన్ అన్నారు.మున్సిపాలిటీ చివరి సమావేశం సందర్బంగా ఆయన సభలో మాట్లాడుతూ 13 వ వార్డ్ లో దాదాపు 50% అభివృద్ధి పనులు చేశానన్నారు. మహబూబ్ నగర్, ఫాతిమ నగర్ ఏరియా లలో అభివృద్ధి చేయలేక పోయినందుకు ఆ ఏరియా ప్రజలకు క్షమాపణ కోరుతున్నానన్నారు.అలాగే అధికారులు, నాయకుల పైన గత 5 సంవత్సరాలలో నేను మాట్లాడిన కఠినమైన మాటలు కేవలం వార్డ్ ప్రజల క్షేమం మరియు అభివృద్ధి కొరకు మాత్రమే మాట్లాడానని, వ్యక్తి గతం గా ఎవ్వరి పైన తనకు కోపతాపాలు లేవన్నారు. అదే విధంగా గతం తో పోల్చుకుంటే చాలా మేర నిధులతో అభివృద్ధి చేశామన్నారు. అవకాశం ఉంటే రాజ్యాంగ విలువలు కలిగిన ఇటువంటి మున్సిపల్ సభలో మరొక్కసారి ఎన్నిక అవ్వాలని ఉందన్నారు. వార్డ్ ప్రజలకు సభ సాక్షిగా ధన్యవాదములు తెలియజేశారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కి, ఎమ్మెల్యే సుదమ్మ కి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి కి మరియు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కి,సహచర కౌన్సిలర్ లకు,కో ఆప్షన్ సభ్యులకు మీడియా మిత్రులకు అందరికి ధన్యవాదములు తెలియజేశారు.

## గజ్జెనపూడిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు దాకారపు కృష్ణ



**కాకినాడ జిల్లా మార్చి 17( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం గజ్జెనపూడి గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమం పశుసంవర్ధక శాఖ అధికారులు,టిడిపి నాయకులు దాకారపు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాడి పశువులకు స్థానిక నాయకుల సమక్షంలో వ్యాధి సంరక్షణ దిశగా గాలికుంటు టీకాలు వేశారు.జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గాలికుంటు నివారణ టీకాలను రైతులు తప్పనిసరిగా పాడి పశువులకు వేయించాలని,పాడి రైతులకు సూచించారు.గాలికుంటు టీకాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ సూచనలతో తమ పాడిపశులను సంరక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అంబేద్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ బాలచంద్ర యోగేశ్వర్ , టిడిపి నాయకులు దాకారపు కృష్ణ, గ్రామ నాయకులు పశు వైద్య సిబ్బంది ,పాడి రైతులు, పాల్గొన్నారు

## సరైన ధర లేక లబోధిబోమంటున్న రైతులు. దొర్నిపాడు



**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 17. ( టి అఖిల్ రిపోర్టర్ ):** ఇరాన్. అమెరికా ఇజ్రాయల్ దేశాల మధ్య యుద్ధ ఉద్రిక్తతల వల్ల. ఎగుమతులు నిలిచిపోవడం తో రైతులు సరైన ధర లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న ధర 2500 నుంచి. 1400 రేటుకు పడిపోవడం వల్ల. చాలా ఇబ్బంది పడుతున్నారు. చేసిన కష్టానికి తగిన ప్రతిఫలం లేదే దేవుడా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జొన్న రేటు. శనగ రేటు కూడా అలాగే ధరలు పడిపోవడం వల్ల యుద్ధమే దీనికి కారణం అని. రైతులు మాకు ఈ పరిస్థితి అని వాపోతున్నారు

## ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసి కిర్లంపూడి మండల కమిటీ ఎన్నిక.

### -జేఏసీ చైర్మన్ గా కిర్లంపూడి తహసీల్దార్ కె సాయికిరణ్.



**కాకినాడ జిల్లా మార్చి 17( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ కిర్లంపూడి మండలం కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జేఏసీ చైర్మన్ గా మండల తహశీల్దార్ కూన సాయికిరణ్,కో చైర్మన్ గా మండల రెవెన్యూ అధికారిణి కె వి సత్యదేవి, మండల కన్వీనర్ గా ఎం.గుర్రయ్య సెక్రటరీ జనరల్ గా సర్వేయర్, జి అనిల్ కుమార్,ట్రెజరర్ గా వి ఆర్ ఓ,ఎస్.జాన్ బాబు,వైస్ చైర్మన్లుగా జి సతీష్ కుమార్,బి శివరామకృష్ణ, బి సాయి ప్రకాష్,బి వి ప్రసాదరావు,జాయింట్ సెక్రెటరీలుగా కె డి ప్రసాద్, ఎం అచ్యుత్ రావు,జి వెంకన్న పలువురు తహశీల్దార్ కార్యాలయం సిబ్బందిని కార్యవర్గ సభ్యులుగా ప్రజాస్వామ్య బద్దంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక ప్రక్రియలో జేఏసీ చైర్మన్ గాఎన్నికైన కిర్లంపూడి తహశీల్దార్ కూన సాయికిరణ్ మాట్లాడుతూ ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ కి అన్ని విధాలా సహకరిస్తానని తెలియజేసారు.జిల్లా కమిటీ తరుపున రాష్ట్ర వీఆర్వోల సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ,ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఏసి వైస్ చైర్మన్ మల్లేష్ అల్లాడి,కాకినాడ జిల్లా జాయింట్ కార్యదర్శి అవసరాల కిషోర్,కాకినాడ డివిజన్ అధ్యక్షులు మెడిశెట్టి కిషోర్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వీఆర్వోలు,వీఆర్ఏలు, సర్వేయర్లు ,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతి ఉత్సవాలకు రాంకో రూ.60 వేల విరాళం



**బనగానపల్లె ప్రతినిది (కొలిమిగుండ్ల)ప్రజా జ్యోతి మార్చి 17 :** కొలిమిగుండ్ల మండలం కోటపాడులో నిర్వహించే చౌడేశ్వరి మాత జ్యోతి ఉత్సవాలకు రాంకో సిమెంట్ పరిశ్రమ వారు ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామ పెద్దలు మంగళవారం వెల్లడించారు. కోటపాడు గ్రామ పెద్దల బృందం రాంకో సిమెంట్ పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ రామరాజును కలవగా రూ.60,000 ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. గ్రామంలో ప్రతి ఏటా జ్యోతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు వెల్లడించారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నగీన



**బనగానపల్లె ప్రతినిది (కొలిమిగుండ్ల)ప్రజా జ్యోతి మార్చి 17 :** కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా నగీన బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ఐ నగీన ను ఇటీవల కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా నిమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఎస్సై నగీన కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు.

## బూత్ నం.324లో ఎచ్చు రవి ముందంజ

### డోర్ టు డోర్‌లో మొదటి స్థానం



**కూనవరం, మార్చి 17 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలోని కూనవరం మేజర్ పంచాయితీ టేకులబోరు గ్రామంలో 'అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధులు పొందిన రైతులపై నిర్వహించిన డోర్ టు డోర్ విజిట్ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి ప్రత్యేక ప్రతిభ కనబరిచారు.నియోజకవర్గ స్థాయిలోనే బూత్ నెంబర్ 324ను మొదటిగా పూర్తి చేసి ఎచ్చు రవి ముందంజలో నిలిచారు. లబ్ధి పొందిన రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి అభిప్రాయాలను సేకరించి, వీడియో రూపంలో చిత్రీకరించి 'మై టిడిపి' యాప్ ద్వారా ముఖ్యమంత్రి డాష్‌బోర్డుకు పంపించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎచ్చు రవిని అభినందిస్తూ, ఆయన కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేయడంలో ఎచ్చు రవి చురుకుగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

## గంజాయి రహిత జిల్లా గా తీర్చిదిద్దుదాం




**బ్రహ్మంగారిమఠం- ప్రజాజ్యోతి మార్చి 17 :** గంజాయి రహిత జిల్లా గా అందరం కలసికట్టుగా తీర్చిదిద్దుదామని బి. మఠం ఎస్సై శివప్రసాద్ తెలిపారు.డ్రగ్స్,గంజాయి కి వ్యతిరేకంగా ణ్ఖీ× ఆధ్వర్యంలో జన చైతన్య జీపు జాతా పేరుతో బ్రహ్మంగారి మఠం కు చేరుకుంది.సెంటర్ లో జిల్లా ఉపాధ్యక్షులు గండి.సునీల్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ణ్ఖీ× రాష్ట్ర కార్యదర్శి జీ.రామన్న,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ గంజాయి మత్తులో యువత తమ బాధ్యతలను మరచి భవిష్యత్ ను పాడు చేసుకుంటున్నారు అన్నారు.ప్రభుత్వాలు వీటిపై కారణంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. వీటివల్ల జరిగే అనర్థాల పై పాఠశాలలో,కళాశాలలో పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు.ప్రతి నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మైదానాలలో ఆధునీకరించాలని అన్నారు.డ్రగ్స్,గంజాయి అంతం ణ్ఖీ× పంతంగా సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విజయ్,నాయకులు అరవింద్,దేవా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** మంగళవారం నాడు అమరావతిలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సోదరుడు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ సీఎం చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.ముఖ్యంగా, పంటలు చేతికి వచ్చే ఈ కీలక సమయంలో కేసీ కెనాల్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బంది కలగకుండా, ఈ నెలాఖరు వరకు నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది. అలాగే, రానున్న వేసవి దృష్ట్యా నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని అఖిలప్రియ ముఖ్యమంత్రి కి విన్నవించడం జరిగింది.తన అభ్యర్థనలపై సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కి ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియా మరియు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆళ్లగడ్డ ప్రజల సంక్షేమం మరియు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని వారు తెలియజేయడం జరిగింది.

# పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

పొనుగుపాటి శ్రీనివాస్




**అమలాపురం ప్రజాజ్యోతి** : డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో భారతీయ జనతా పార్టీ ఎస్సీమో ర్చ.. .....అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్యా వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పన తల సురేష్ వారి సూచన మేర రాష్ట్రంలోని పారిశుధ్య కార్మికులను గౌరవించాలని పిలుపుని చ్చారు.కావున ఈరోజు అమలాపురం మున్సిపాలిటీ కార్మికులను ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షులు పొనుగుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజం ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేవని పొనుగుపాటి అన్నారు .వారిని గౌరవించడం ప్రతి పౌరుడు మీద ఉందని ఆయన తెలియజేశారు.మహిళా కార్మికులకు సాలువల కప్పి వారికి ప్రధాన నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ ఫోటోను వారికి బహుకరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్,టౌన్ అధ్యక్షులు అయ్యల భాషా, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దిగుమర్తి ఏడుకొండలు, అయితాబత్తుల శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు

# ఔషధ మొక్కల సాగులో ఆంధ్రప్రదేశ్ ముందంజ

-ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం వెల్లడి



**కాకినాడ జిల్లా మార్చి 17( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** రాజ్యసభలో సభ్యుడు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇస్తూ,ఆంధ్రప్రదేశ్ ఔషధ మరియు సుగంధ మొక్కల సాగులో దేశవ్యాప్తంగా ముందంజలో నిలిచిన ట్లుతెలిపారు.జాతీయ ఆయుష్ మిషన్ మరియు రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రం గణనీయ పురోగతి సాధించిందని తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో 15,682 హెక్టార్లలో సాగు జరగగా, 1,51,000 క్వింటాళ్ల ఉత్పత్తి నమోదై, రూ.312.79 కోట్ల విలువ సాధించబడిందని వెల్లడించారు.నన్నారి, సింధూర, అశ్వగంధ, ఘృతకుమారి,పిప్పలి,తులసి వంటి పంటలు ప్రధానంగాసాగవుతున్నాయని మంత్రి తెలిపారు.అలాగే 2015--2020 మధ్య 9,785 మంది రైతులు సబ్సిడీలు మరియు పంట అనంతర మౌలిక సదుపాయాల ద్వారా లబ్ధి పొందారని,12 పోస్ట్-హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఔషధ మొక్కల ఎగుమతులు 2020--21లో ?2,796 కోట్ల నుంచి 2024--25లో ?4,508 కోట్లకు పెరిగినట్లు కేంద్రం తెలిపింది.

# అల్లిగూడెం సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం




**చింతూరు మార్చి 17 ప్రజా జ్యోతి** : గిరిజన సంస్కృతి, పోలవరం జిల్లా బ్యూరో, మార్చి 17: పోలవరం జిల్లా చింతూరు మండలం అల్లిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ రితీష్ ఠాగూర్ ఆదేశాల మేరకు 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్ ద్వారా ఉచిత సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలోని గ్రామీణ గిరిజన మహిళలు మహిళలకు ఫినాయిల్, వాషింగ్ పౌడర్ ,కొవ్వొత్తులు, అగరవత్తులు తయారీ చేయడం అనేది ప్రముఖ నిపుణులు విశాఖపట్నం శంకర్ ద్వారా నేర్పించడం జరిగింది. దీనివలన మహిళలు స్వయంగా తయారు చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందుతారని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలందరికీ తయారు సామాగ్రి కూడా ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్ , నాజిల్ , ఎస్ యం ఓ, రామ కృష్ణ వే ణు.బి అసిస్టెంట్ కమాండెంట్, స్థానిక సర్పంచ్ పాయం చంద్రయ్య, ఎంపీటీసీ సున్నం నాగరాజు, స్థానిక గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్ వెట్టి శంకర్, కుంజా రఘు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి




**ఎమ్మిగనూరు మార్చ్ 17(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని బనవాసి ఫారం గ్రామాన్ని సందర్శించిన గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా -అన్నదాత సుఖీభవ - పథకం కింద రైతులకు ఈ సంవత్సరానికి వ్యవసాయ ఖర్చుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రూ. 20,000 ఆర్థిక సహాయం గురించి గ్రామస్థులకు, రైతులకు వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.తదనంతరం గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి, కొత్త రహదారులు, డ్రైనేజీలు, ప్రజా సమస్యలు మరియు పారిశుద్ధ్య అంశాలపై సంబంధిత శాఖ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకుంటాం ఏట్టిగట్టు నిర్మాణాని పూర్తిచేస్తాం.

## ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్లా

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** : డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం తీర ప్రాంత సమీపంలో ఉన్న వరిచేలు సముద్రపు నీరు పోటు ఎత్తడంతో పండడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నిళ్ళుగా ఇదే పరిస్థితి రావడంతో పండించడం మానేశారు. మంగళవారం ఆ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు రైతులకు హామీ ఇచ్చారు. పాడైపోయిన షట్టర్ ప్రాంతంలో కొత్త షటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏటుగట్టు నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేశామని, అది పూర్తి అయిపోయిన తర్వాత పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి చేయడానికి మరో 10 కోట్లు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏటిగట్టు ఆక్రమణలను తొలగించి హెడ్ వర్క్స్ కు అప్పచెప్పాలని తాసిల్దార్ రవికిరణ్ ను ఎమ్మెల్యే ఆదేశించారు అనంతరం



సత్తమ్మ చెట్టు ప్రాథమిక పాఠశాలకు వెళ్లి పిల్లలకు పెడుతున్న ఆహారాన్నిపరిశీలించారు. ఆయన ఆహారాన్ని రుచి చూశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కాట్రేనికోన హైస్కూల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను పరిశీలించారు. వెంటనే వాటి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట రాష్ట్ర మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు చెల్లి సురేష్, నీటి సంఘం డైరెక్టర్ వాసంశెట్టి రాజేశ్వరరావు, కాట్రేనికోన సొసైటీ డైరెక్టర్ మోకా అప్పాజీ, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు వంగా దుర్గ బాబు, టిడిపి నాయకులు పచ్చమట్ల సూర్యనారాయణ రాజు, కాంగ్రేగుల సత్య ప్రసాద్, వనసర్ల నాగేశ్వరరావు, శీలం సూర్యనారాయణ, జంగా శ్రీనివాసరావు, బండారు ఏసు, నల్ల రామకృష్ణకదలి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 64 కుటుంబాలకు పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు మార్చ్ 17(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రహరీ గోడ పక్కన నివసిస్తున్న కుటుంబాలకు పట్టా స్థల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు .మున్సిపాలిటీ స్థలంలో నివసిస్తున్న ఈ కుటుంబాలకు కోర్టు ఆదేశాల మేరకు స్థలాన్ని ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో, వారు నిరాశ్రయులుగా మారకుండా ఎమ్మెల్యే గారు ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించారు. ఫలితంగా మొత్తం 64 కుటుంబాలకు పట్టా స్థలాన్ని మంజూరు చేయించగా, ప్రతి కుటుంబానికి 3 సెంట్ల చొప్పున పట్టాల్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల తహసీల్దార్ కే శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, సంబంధిత అధికారులు,ాావీజ చైర్మన్, పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

-- పాల్గొన్న ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి





**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి శ్రీరామ్** : చింతకొమ్మదిన్నె మండలం ఇందిరానగర్‌లో ముస్లిం సోదరుల కోసం ఏటూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించగా, ఆయన హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఏటూరు రామచంద్రారెడ్డి, ముస్లిం సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తమ ప్రాంత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఎంతో పుణ్యమయమైనదని, ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటూరు రామచంద్రారెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్నకు పితృవియోగం



**పాలకొల్లు. ప్రజాజ్యోతి కొట్టి రామం.మార్చి-17 :** వైసిపీ పోడూరు మండల కన్వీనర్, గుమ్మలూరు మాజీ ఎంపీటీసీ పశు గణాభివృద్ధి శాఖ జిల్లా మాజీ డైరెక్టర్ పిల్లి నాగన్నకు పితృవియోగం జరిగింది. పిల్లి నాగన్న తండ్రి పిల్లి సంపతరావు (79), మంగళవారం వయోబారం తో అస్వస్తతకు గురయి గుమ్మలూరు లోని తమ నివాసంలో కన్ను మూశారు . పిల్లి సంపతరావు కు భార్య పిల్లి రత్నమ్మ, కుమారుడు పిల్లి నాగన్న, మరో ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సంపత రావుకు ఆరుగురు మనవరాళ్ళు నలుగురు మనవళ్ళు ఉన్నారు. ఆయన ఉత్తమ రైతుగా బాల్యం నుండి వ్యవసాయంపై ఎక్కువ ఆసక్తి కలిగి ఉండి మంచి రైతుగా పేరు తెచ్చుకున్నారు. వైసీపీ మండల కన్వీనర్ పిల్లి నాగన్నకు పితృవియోగం పట్ల గమండలంలో పలువురు విభ్రాంతి చెందారు. సంపతరావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, పలువురు మండల, గ్రామ వైసిపి నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజ గోపాల్ రెడ్డి సేవలు అభినందనీయం

- ఎంఆర్ఎఫ్ రమణారెడ్డి



బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 17 (ప్రజా జ్యోతి)
బద్వేల్ మున్సిపాలిటీ చైర్మన్గా ఐదు సంవత్సరాలు పాటు దిగ్విజయంగా పూర్తి చేసుకుని గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డిని వైసీపీ నాయకులు ఎంఆర్ఎఫ్ రమణారెడ్డి గజమాల పట్టు శాలవతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. వారితోపాటు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుద లను గజమాల పట్టు శాలవాలతో రమణారెడ్డి, కృష్ణారెడ్డి చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

# జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, తదితరులు..





**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి, మార్చి 17) :** అనంతపురం నగరంలోని డా.బిఆర్.అంబేద్కర్ భవన్లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు - 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ఎం.కేశవరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, పలువురు డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముస్లింలు నమాజ్ చేసి ఉపవాస దీక్షలు విరమించగా, వారితో పాటు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఆర్టీసీ జోనల్ చైర్మన్, తదితరులు నమాజ్ చేశారు. స్వయాన ఎమ్మెల్యే దగ్గుపాటి ముస్లింలకు వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లింలు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ముస్లింలలో 4 లక్షల 38 వేల మందికి మందికి ఇస్తూ ఏడాదికి 4,511 కోట్ల రూపాయలు అందిస్తున్నారని, 4 లక్షల 50 వేల మంది ముస్లిం విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తున్నారని, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు 19,215 మందికి 264 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజాన్లకు పెండింగ్ లో ఉన్న 6 నెలల వేతనాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని, మొత్తం 45 కోట్ల రూపాయలను ఈ రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారన్నారు. ముస్లిం జీవన ప్రమాణాలు పెంచేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నగరంలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ముస్లింలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం పట్ల సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే మగ కార్యకర్తలకు కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 17) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న మగ ఆరోగ్య కార్యకర్తలుకు కీటక జనిత వ్యాధులపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం మలేరియా అధికారి ఓబులు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమంలో కీటకాల ద్వారా వ్యాపించు మలేరియా, డెంగు, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా, కాలా ఆజార్ వంటి జబ్బులపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలియజేశారు. అనంతపురం జిల్లాలో 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది పురుషులు జాతీయ కీటకజనత రోగ నియంత్రణ కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని దోమల ద్వారా మలేరియా డెంగ్యూ లాంటి జబ్బులు రాకుండా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వ్యాధులు పట్ల అవగాహన నివారణ చర్యలు గురించి, రక్త పరీక్షలు గురించి తెలియజేయాలని మలేరియా, డెంగీ వ్యాధులు వల్ల వేలాది రూపాయలు పేద ప్రజల ఖర్చుపెట్టకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు చేపట్టాలని ఓబులు వ్యక్తం చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని లేనియెడల తాము ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఉరవకొండ,రాయదుర్గం, గుంతకల్లు,తాడిపత్రి, మలేరియా సబ్ యూనిట్ అధికారులు అబ్దుల్, మునాఫ్, మద్దయ్య,బత్తుల కోదండరాంరెడ్డి, నాగేంద్రప్రసాద్,ఎస్ ప్రభాకర్, రామకృష్ణ మరియు హెల్త్ సూపర్వైజర్లు శ్రీధర్, నూర్ భాషా, లోకేశ్వర్ రెడ్డి, రమేష్ , ఆరోగ్య కార్యకర్తలకు పలు సూచనలు,శిక్షణ ఇచ్చారు.

## ప్రశాంతంగా ముగిసిన చివరి కౌన్సిల్ సమావేశం




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (ప్రజా జ్యోతి):** బద్వేల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన చివరి కౌన్సిల్ సమావేశం ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా గారు హాజరయ్యారు. ప్రారంభంలో మున్సిపల్ కమిషనర్ సమావేశ అజెండాను చదివి వినిపించగా, అనంతరం వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు తమ పదవీకాలంలో ప్రజల సంక్షేమం కోసం చేసిన అభివృద్ధి పనులను వివరించి, భవిష్యత్తులో ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే మరింత నిబద్ధతతో సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి గార్లు మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చి అనేక కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయానికి ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త భవన నిర్మాణం చేపట్టి, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి సేవ కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. చివరగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో వారికి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా గారు అధికారులు ఘనంగా సన్మానం చేసి వారి సేవలను అభినందించారు.

## సాలూరు పురపాలక సంఘం సాలూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా నియమితులైన



గౌ " =. వైశాలి సబ్ కలెక్టర్ పార్వతీపురం మన్యం జిల్లా వారిని మున్సిపల్ కమిషనర్ టిటి రత్నకుమార్ గారు, సాలూరు మున్సిపాలిటీ సెక్షన్ అధికారులు బివి ప్రసాద్ గారు (ఇ.జు), ఎల్ బాలకృష్ణ గారు సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు ఆసీస్ కుమార్ గారు (=ా) మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మున్సిపాలిటీ యొక్క పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అధికారులందరూ కలిసికట్టుగా విధులు నిర్వహించాలని పురపాల సంఘం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే క్లియర్ చేయాలని పురపాలక అభివృద్ధికి సిబ్బంది అందరూ పని చేయాలని తెలియజేయడం జరిగింది.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా సహాయం



**బాపట్ల మార్చి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా సాయం అందజేయడం నిబద్ధతకు నిదర్శనమన్నారు.కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం గ్రామానికి చెందిన అక్కల కృష్ణారెడ్డి పార్టీ సభ్యత్వం పొందిన నేపథ్యంలో బీమా సౌకర్యం కల్పించబడింది. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఆయన మృతి చెందగా, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకులు బాజీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నక్కల వెంకటస్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలవడం పార్టీ విధానమని తెలిపారు. ఈ సహాయం అందడంతో బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతపురంలో మాతాశిశు మరణాల సమీక్ష సమావేశం

### ఏ తల్లి జన్మనిస్తూ చనిపోకూడదు, ఏ శిశువు జన్మిస్తూ మరణించకూడదు




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి, మార్చి 17):** అనంతపురం పట్టణంలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన జిల్లాలో జరిగిన మాతృ మరణాలు శిశు మరణాలు పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో 6 శిశు మరణాలు పై సమీక్ష నిర్వహించడం జరిగింది. గ్రామస్థాయిలో పనిచేసినటువంటి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ముఖ్యంగా మాత శిశు సేవలపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో జిల్లాలో ఎలాంటి మాత శిశు మరణాలు జరగకుండా చూడాలని చెప్పడం జరిగినది. ముఖ్యముగా గర్భవతులకు మరియు బాలింతలకు ప్రభుత్వము నుంచి ఇచ్చు సేవలు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలో ఉన్న గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలకు తగిన పరీక్షలు నిర్వహించి ప్రమాదకరమైన లక్షణములు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మందులు ఇప్పించి వాటిని క్రమం తప్పకుండా వాడేలా చూడాలని తెలియజేశారు. గ్రామస్థాయిలో ముఖ్యముగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట్టినప్పుడు పిల్లలు వారి వయస్సుకు తగ్గ బరువు ఉన్నదా లేదా అని బరువులు చూడాలని మరియు వారి ఎత్తుకు తగ్గ బరువు కొలతలను ఎంసిహెచ్ కార్డు నందు నమోదు చేయాలని సూచించడం జరిగింది. గర్భవతులు, బాలింతలు, మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అంగనవాడి కేంద్రం నుండి పోషకాహారము తీసుకోవాలని అలాగే కాన్పు అయిన తర్వాత 180 రోజులు ఐరన్ మరియు క్యాల్షియం మాత్రలు వాడాలని, ప్రతి నెల 9వ తేదీ మరియు 10వ తేదీ పిఎంఎస్ఎంఏ ప్రోగ్రామ్ నందు కచ్చితంగా పీహెచ్ స్థాయిలో ఉన్న గర్భిణులకు వైద్య అధికారులకు తప్పక పరీక్ష చేయాలని మరియు అవసరమైన వారికి టిఫ స్కానింగ్ కు రిఫర్ చేయాలని దీని ద్వారా జన్యుపరమైన లోపములో గల పుట్టే పిల్లలను నివారించవచ్చునని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి డిఐఓ, డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్, డిసిహెచ్ ఎస్ డాక్టర్ సోమశేఖర్ , మత్తుమందు వైద్యులు, డాక్టర్ దినకర్, చిన్నపిల్లల వైద్యులు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డిపిఎమ్ఓ, డాక్టర్ బి విష్ణుమూర్తి ఎన్ సి డి పి ఓ, పి ప్రమీల దేవి, హేమలత పాల్గొన్నారు.

# ములగలంపల్లిలో ఇఫ్తార్ విందు పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి గ్రామంలోని స్థానిక మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.?ఘన స్వాగతం మరియు సన్మానం ?మసీదుకు చేరుకున్న ఎమ్మెల్యేకు ముస్లిం మత పెద్దలు, సోదరులు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, గౌరవపూర్వకంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, వారితో కాసేపు ముచ్చటించి సోదరభావాన్ని చాటారు.

**శాంతికి ప్రతీక రంజాన్:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**శాంతి సందేశం:** రంజాన్ మాసం అనేది శాంతి, సహనం మరియు పరస్పర గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**ఐక్యత:** సమాజలో సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ఇటువంటి సామూహిక విందులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

**భారతీయ సంస్కృతి:** అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి ఉన్న గొప్పదనమని కొనియాడారు.

**ప్రభుత్వ నిబద్ధత:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ సర్పంచ్ సరియం రాజుతో పాటు సరియం ముత్యాలరావు, కొప్పుల శ్రీకాంత్, కోలా మధు, పాలోజి పండు, నారగాని నరేంద్ర, జిలుగుల శివ, సొంటి రామకృష్ణ పాల్గొన్నారు.

?అలాగే నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ చాప రవి, టీడీపీ సీనియర్ నాయకులు ఉండవల్లి సోమసుందరం, బాజీ, మరీదు పండు, ఆకి రెడ్డి ప్రసాద్, తమ్మన సాంబశివరావు, గూడెల్లి లక్ష్మీనారాయణ, ఊడా కొండయ్య, మిడత నాగరాజు మరియు ఇతర కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 19 నుంచి నందవరం శ్రీ చౌడేశ్వరి జ్యోతి బ్రహ్మోత్సవాలు,,

### ఉత్సవాలకు సర్వం సిద్ధం



**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 17 :** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఈ నెల 19 శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది నుంచి అమ్మవారి రాయభార, జ్యోతి, రథోత్సవ మహోత్సవాలు జయప్రదంగా నిర్వహించుటకు సన్నాహాలు పూర్తయ్యాయని ఆలయ సహాయ కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసులురెడ్డి,చైర్మన్ పి నాగార్జునరెడ్డిలు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ అన్ని శాఖలతో సమన్వయంగా కలిసి పనిచేసి నందవరం చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవాలు జయప్రదం చేస్తామన్నారు. ఇటీవలే రాష్ట్ర ఆర్ అండ్ బి మినిస్టర్ బీసీ జనార్ధనరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ పీవీ.నాగార్జున రెడ్డి , పాలక మండలి సభ్యులు,విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ, హెల్త్ డిపార్ట్మెంట్ , ఫైర్ శాఖ అధికారులతో ఉత్సవాలను జయప్రదంగా నిర్వహించేందుకు సమావేశం జరిపామని అన్నారు.మంత్రి ఆదేశానుసారం ఏడు రోజులు జరగబోయేటువంటి. శ్రీ చౌడేశ్వరి దేవి తిరుణాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురు కాకుండా లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

**19 నుంచి 25 వరకు జ్యోతి ఉత్సవాలు, ...**భక్తుల కోరికలు తీర్చే మహిమాన్వితురాలిగా ఖ్యాతి పొందిన నందవరం చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకలకు ఉభయ తెలుగు రాష్ట్రాల తోపాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు భారీగా సంఖ్యలో తరలివస్తారు. తొగట వీర క్షత్రి యుల జ్యోతుల ప్రదర్శన కార్యక్రమం ఉత్సవాలకే ప్రత్యే కం. ఉత్సవాల్లో భాగంగా 19 వ తేదీ ఉదయం అంకురార్పణ పూజలు, సాయంత్రం పన్నెరపు బండ్లు తిప్పు కార్యక్రమం ఉంటుంది. 20 న శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం, గ్రామోత్సవం,21న సాయంత్రం అమ్మవారి రాయభార మహోత్సవం, 22 న రాత్రి 12 గంటలకు అమ్మవారికి దిష్టి చుక్క పెట్టుట, అనంతరం జ్యోతి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 23 న సాయంత్రం అమ్మవారి రథోత్సవం పోవడం, 24 న రథోత్సవం రావడం, 25 న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

**ఉత్సవాల్లో జ్యోతి ఉత్సవం ప్రత్యేకం,....**ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 22 వ తేదీ అర్ధరాత్రి (తెల్లవారితే గురువారం) జరిగే జ్యోతి ఉత్సవాలకు అధిక సంఖ్యలో తొగట వీరక్షత్రియులు నందవరం గ్రామానికి చేరుకుంటారు. గ్రామంలోని శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయం సమీపం నుంచి భక్తులు గోధుమ పిండి, నెయ్యి, బెల్లం పాకంతో తయారు చేసిన జ్యోతిని తలపై పెట్టుకుని భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనగా శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయానికి చేరుకుంటారు. ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో జ్యోతితో వచ్చిన భక్తులు నడిచి వెళ్లి భక్తిని చాటుతారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లిస్తారు. సుమారు 600నుంచి 800 వరకు జ్యోతులను భక్తులు అమ్మవారికి మొక్కుల్లో భాగంగా సమర్పిస్తారు . అలాగే ఈ జ్యోతి ఉత్సవాన్ని చూసేందుకు, అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది.

## బి ఆర్ నాయుడు ని సస్పెండ్ చేయాలంటూ నిరసన ర్యాలీ



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** తిరుపతిలో బీఆర్ నాయుడి శృంగార లీలల ఉదంతం పై బి ఆర్ నాయుడు బస చేసిన హోటల్ దగ్గర టీటీడీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని శాంతియుత నిరసన చేపట్టిన తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై టీడీపీ గుండాలు దాడి చేయడమే కాకుండా వారిపై వాజ/ాు కేసులు నమోదు చేసిన కారణంగా ఈ రోజు భీమవరంటౌన్ లో లిపశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ ముదునూరి ప్రసాద్ రాజు గారి ఆధ్వర్యంలో ప్రకాశం చౌక్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లినరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళికృష్ణంరాజు ఎమ్మెల్సీ కావూరు శ్రీను గారు,ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పి.వి.ఎల్ నరసింహారాజు గారు,భీమవరం నియోజకవర్గ సమన్వయకర్త చిన్నవిల్లి వెంకట రాయుడు , తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం ,పార్లమెంట్ సెక్రటరీ లు ఎడ్ల తాతాజీ,పేరిచర్ల విజయ నరసింహారాజు ,ఎ ఎస్ రాజు మరియు వివిధ హోదాలో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీరు సీసాతో దాడి కేసులో ముద్దాయికి జైలు శిక్ష



**కడప, చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ :** చిం తకొమ్మ దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెంబర్ 376/2023 కేసులో కోర్టు తీర్పు వెలువడింది. ఈ కేసును కడపలోని అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు ( ఎ ఎ ఎస్ జె కోర్టు) విచారించింది.కేసు వివరాలు: 2023 అక్టోబర్ 26న సాయంత్రం 6:30 గంటల సమయంలో సి కె దిన్నె మండలం ఆర్ కృష్ణాపురం గ్రామంలో రామ్మోహన్ రెడ్డి కిరాణా షాప్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఫిర్యాదిదారు పిల్లనారిగాండ్ల గంగాదేవి కుమారుడు జగదీష్ సింహాద్రిపై ముద్దాయి సోము శివ ప్రశాంత్ బీరు సీసాతో దాడి చేశాడు.జగదీష్ సింహాద్రి కటింగ్ కోసం వెళ్తున్న సమయంలో ముద్దాయి అతనిని అడ్డుకుని వాగ్వాదానికి దిగాడు. అనంతరం వెనుక నుంచి స్కూటీపై వచ్చి బీరు బాటిల్‌తో తలపై కొట్టి గాయపరిచాడు. బాధితుడు పారిపోతుండగా ముద్దాయి మరింతగా దాడి చేసి ప్రాణహాని కలిగించేలా ప్రవర్తించినట్లు విచారణలో తేలింది.గాయపడిన జగదీష్‌ను కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం ఫిర్యాదు మేరకు 31 అక్టోబర్ 2023న కేసు నమోదు చేశారు.కోర్టు తీర్పు: ఈ కేసును విచారించిన గౌరవనీయ అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జి.సి. ఆసిఫా సుల్తానా ముద్దాయి నేరం నిరూపితమైందని తేల్చారు.దీనితో:ఝాజ సెక్షన్ 307 కింద 2 సంవత్సరాల జైలు శిక్ష ం ?10,000 జరిమానా

ఝాజ సెక్షన్ 324 కింద 2 సంవత్సరాల జైలు శిక్ష ం ?10,000 జరిమానావిధిస్తూ తీర్పు ఇచ్చారు.పోలీసుల పాత్ర: ఈ కేసును దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేసిన సి కె దిన్నె ఎస్సై బి. శ్రీనివాసులరెడ్డి,

ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన ఎ పి పి బొక్కసం శ్రీనివాసులు,

కోర్టులో సాక్షులను హాజరు పరిచిన సిబ్బంది వెంకటేశ్వర్లు, పుల్లయ్య, జె.సి. రెడ్డయ్యల సేవలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,